ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

SUNDAY 08TH FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 308 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 08 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 308 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు**

రాయపూర్,ఫిబ్రవరి 7 మావోయిస్టులకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ జిల్లా బస్తర్ డివిజన్‌లో 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు

➢ 2వ పేజిలో..

# హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

- దట్టంగా అలముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరి
- మంటలను ఆర్పిన ఐదు ఫైర్ ఇంజన్లు

హైదరాబాద్,ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్)

హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేసారు. అయితే అత్యంత రద్దీగా ఉండే ఈ ఆప్రాంతంలో పక్కనే నీలోఫర్ ఆస్పత్రి కూడా ఉంది. ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాంచారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. పోలీసులు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను

➢ మిగతా 2వ పేజిలో..




## మొదటి అంతస్తులో చెలరేగిన మంటలు

మంటల్లో కీలక పత్రాలు, కంప్యూటర్లు ఆగ్నికి ఆహుతి

సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి వెల్లడి

➢ 2వ పేజిలో..



## మలేసియాలో ప్రధాని మోడీ ..

- ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

➢ 2వ పేజిలో..

# మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

- అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు
- విపక్షాలు అభివృద్ధికి అడ్డం పడుతున్నాయి
- మంత్రి పొన్నంతో కలసి మీడియా సమావేశంలో తుమ్మల

సిద్దిపేట,ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్)

పంచాయితీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని, మెజార్టీ సీట్లను కాంగరెస్ గెలుచుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అసాధ్యమని భావించిన ఎన్నో

➢ మిగతా 2వ పేజిలో..



# విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి

- పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలదే
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

విశాఖపట్నం,ఫిబ్రవరి 7(అక్షరం న్యూస్)

విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందన్నారు. చదువు

➢ మిగతా 2వ పేజిలో..



## ఓటుకు నోటు ఆధారాలు తగులబెట్టారన్న కెటిఆర్

- ప్రమాదంపై అనుమానాలున్నాయని ఎక్స్ వేదికగా వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి 7 హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగ్‌లను, ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టించిన తప్పుడు ఆధారాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నంగా కనిపిస్తుందని సందేహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. కాగా, బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొత్తం

➢ మిగతా 2వ పేజిలో..

## ఆధిపత్య పోరు కావాలా..అభివృద్ధి కావాల?

- మున్సిపల్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు

గజ్వేల్,ఫిబ్రవరి7 తూప్రాన్‌లో కాంగ్రెస్ నాయకుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. నర్సారెడ్డి, మైనంపల్లి మధ్య ఆధిపత్యం కోసం ప్రజలను బలి చేస్తున్నారని మండిపడ్డారు. మీకు ఆధిపత్య రాజకీయాలు కావాలా? లేక అభివృద్ధి కావాలా? ఆలోచించండని ప్రజలకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తూప్రాన్‌లో హరీశ్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా అల్లాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు ప్రసంగించారు. అక్కడి నుంచి తూప్రాన్ బస్టాండ్ వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. తూప్రాన్ అభివృద్ధిని గుర్తుచేస్తూ, కాంగ్రెస్ పాలనను ఎండగట్టారు.ఒకప్పుడు తూప్రాన్‌లో మంచినీళు కావాలంటే మూడు రోజులకోసారి వచ్చేవని.. గీతారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బిందెలతో అడ్డం పడి నిరసన తెలిపేవాళ్లు అని హరీశ్‌రావు గుర్తుచేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

- మరో మూడేళ్లు అధికారంలో ఉండేది మేమే
- అభివృద్ధి చేస్తున్నాం..ఇంకా చేసి చూపిస్తాం
- వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం
- కేసిఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారింది
- దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసిన చరిత్ర దాగదు
- బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి
- వికారబాద్ జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ పిలుపు



హైదరాబాద్,ఫిబ్రవరి 7 తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ..వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి , వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే

➢ మిగతా 2వ పేజిలో..

# హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

➢ మొదటి పేజి తరువాయి

క్రమబద్ధీకరిస్తూ, ఎవరినీ ల్యాబ్ లోపలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ÷ూగా.. ఉదయం 10:00 గంటల ప్రాంతంలో మొదటి ఫ్లోర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ఫ్లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో పలు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ మంటల్లో ఫోన్ ట్యాపింగ్‌కు కేసుకు సంబంధించిన హార్డ్ డిస్కులూ కాలిపోయినట్లు సమాచారం.నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, ఈ అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓటుకు నోటు కేసు సహా పలు కీలక కేసులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఎవిడెన్స్‌లు ఇక్కడే ఉండటంతో ఈ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉండొచ్చని అంటున్నారు.

# మలేసియాలో ప్రధాని మోడీ ..

కౌలాలంపూర్,ఫిబ్రవరి 7 మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారంనాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, అస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు. ఇండియాను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఓ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్‌ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు. మలేసియాను ప్రపంచం లోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్-మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలనచిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందిరికీ తెలిసిందేనని అన్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన చాలామందికి ఈ విషయం తెలియదని, తాను గత పర్యటనలో ఆశ్చర్యానికి గురయ్యానని చెప్పారు. ఇండియాలోని పాపులర్ హిందీ గీతాలను అన్వర్ ఇబ్రహీం ఆలపిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయని, లెజెండ్రీ ఎంజీఆర్ తమిళ పాటలను ఆయన బాగా ఇష్టపడతారని అన్నారు. దీనికి ముందు, భారత్‌కు చెందిన 800 మందికి పైగా నృత్యకారులు ప్రధానికి విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. భారత సంతతి ఆత్మీయ సమ్మేళనం వద్ద 'భారత్ మాతా కీ జై', 'మోదీ, మోదీ' అనే నినాదాలతో ఆయనకు సాదర స్వాగతం లభించింది.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

➢ మొదటి పేజి తరువాయి

ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారంనాడు లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్‌పూర్‌లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్‌షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ÷ూగా, జిజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్‌తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి కా÷-దగ్గ÷క్స్ వైర్‌లు, జెలటిన్ స్టిక్‌లో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 50 వేల తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. కాగా, తక్కిన మావోయిస్టు క్యాడర్ కూడా హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి భద్రత, గౌరవంగా జీవించేందుకు అవసరమైన పునరావాసం కల్పిస్తామని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ కోరారు.

# మొదటి అంతస్తులో చెలరేగిన మంటలు

హైదరాబాద్,ఫిబ్రవరి 7 హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కీలక పత్రాలు మంటల్లో కాలిపోయినట్లు సమాచారం. అయితే ఈ అగ్నిప్రమాదానికి సంబంధించి.. హైదరాబాద్ పోలీస్ సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని ఆమె తెలిపారు. శనివారం ఉదయం 10:00 గంటలకు అగ్ని ప్రమాదంపై సమాచారం అందిందని డీసీపీ శిల్పవల్లి వివరించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పుకొచ్చారు. నేర పరిశోధనకు సంబంధించిన ఫైల్స్, ఎవిడెన్స్‌కు సంబంధించి ఈ ల్యాబ్ నుంచే ఆపరేషన్ జరుగుతుందని తెలిపారు. మంటల్లో కీలక ఫైల్స్ కాలిపోయిన విషయంపై ఇంకా స్పష్టత లేదన్నారు. మొదటి అంతస్తులో కంప్యూటర్స్ ఉంటాయని ఆమె వెల్లడించారు. 5 ఫైర్ ఇంజిన్‌ల సాయంతో మంటలను పూర్తిగా అదుపు చేశామని డీసీపీ తెలిపారు. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ బాయ్ మంటలను గమనించి సమాచారం అందించారని వివరించారు. ఆఫీస్ బాయ్ గమనించి వెంటనే మంటలార్పే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ క్రమంలో అతను అస్వస్థతకు లోనయ్యారని.. వెంటనే 108లో ఆస్పత్రికి తరలించామని డీసీపీ తెలిపారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు నలుగురు ఉద్యోగులు లోపలే ఉన్నారన్నారు. మంటలు గమనించి వారు సురక్షితంగా బయటపడ్డారని ఆమె చెప్పారు. తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో మంటలు అదుపులోకి వచ్చాయని డీఎఫ్ఓ శ్రీ దాస్ తెలిపారు. మొదటి అంతస్తులోని వివిధ కేసులకు సంబంధించిన సీజ్డ్ ప్రాపర్టీ విభాగంలో అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. చాలా విలువైన హార్డ్ డిస్కులు, డాక్యుమెంట్స్ అగ్నికి ఆహుతయ్యాయని వివరించారు. ఇవాళ ఉదయం 10:22 గంటలకు అగ్నిప్రమాదం గురించి సమాచారం అందిందని ఆయన అన్నారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నామని.. అప్పటికే మంటలు ఎగసి పడుతున్నాయని తెలిపారు. కెమికల్ ల్యాబ్ మెటీరియల్ మొత్తం రెండో అంతస్తులో ఉందని చెప్పుకొచ్చారు. అయితే రెండో అంతస్తుకు మంటలు వ్యాపించలేదన్నారు. మొదటి అంతస్తులో సెన్సిటివ్‌గా ఉన్న ఎ÷-లాస్టిక్ వస్తువుల కాలిపోయాయని వివరించారు.హార్డ్ డిస్కులు పూర్తిగా కాలిపోయాయా.. పాక్షికంగా కాలాయా.. అన్నది పరిశీలించాలని డీఎఫ్ఓ తెలిపారు.

# మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

➢ మొదటి పేజి తరువాయి

సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించిందని స్పష్టం చేశారు. కేవలం అసూయతోనే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలు వారిని ఎప్పుడో తిరస్కరించారని ఆయన ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వేదికగా జరిగిన మీడియా సమావేశంలోతుమ్మల నాగేశ్వర్ రావు ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక నిర్ణయాలను మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా బీసీ కులగణన చేపట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన గర్వంగా ప్రకటించారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకునే నేడు కేంద్ర ప్రభుత్వం కూడా తలవంచి కులగణన చేపట్టబోతోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాల నాటి కల సాకారం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 13,000 కోట్లు వెచ్చించి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని ఆయన వెల్లడించారు. గత పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన వారే నేడు నీతులు మాట్లాడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతాంగం, పేదలు, నిరుద్యోగులు సంతోషంగా ఉంటే ఓర్వలేక ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ , పంచాయతీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పని అయిపోయిందని ప్రచారం చేశారు, కానీ ప్రజలు తమ ఓటుతో మమ్మల్ని ఆశీర్వదించి వారికి బుద్ధి చెప్పారు' అని తుమ్మల గుర్తు చేశారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ప్రతిపక్షాల విమర్శలకు ప్రజలు సమాధానం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆశించిన స్థాయిలో సహకరించకపోయినప్పటికీ, అవసరమైతే తల తాకట్టు పెట్టయినా సరే అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల తేల్చి చెప్పారు. తాము చేసే పనులే తమకు రక్షణ అని, కాంగ్రెస్ పార్టీ ఎవరి విమర్శలకూ బెదరదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 100 శాతం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు.

# విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి

➢ మొదటి పేజి తరువాయి

అంటే కేవలం ఉద్యోగం సంపాదించడమే కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని అన్నారు వెంకయ్యనాయుడు. ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విర్రవీగుతూ బూతులు తిడుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తగిన సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఒక ఫ్యాషన్‌లా మారిపోయిందని మండిపడ్డారు. ఎంత ఎక్కువ బూతులు మాట్లాడితే అంత పబ్లిసిటీ వస్తుందని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు. కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు కంచికల రమేశ్ బాబు, విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాస్‌లతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో కొంతసేపు సరదాగా మాట్లాడిన మాజీ ఉపరాష్ట్రపతి.. ఆ తర్వాత స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

# ఓటుకు నోటు ఆధారాలు తగులబెట్టారన్న కెటిఆర్

➢ మొదటి పేజి తరువాయి

ల్యాబ్ కాలిపోతుంది.. ఏ ఆధారాలు నాశనం చేశావు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ల్యాబ్‌లోని మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా

దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ÷రిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత ఆస్తి నష్టంపై స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

➢ మొదటి పేజి తరువాయి

బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ-ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని గుర్తు చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విషం చిమ్మే పాములకు మళ్ళీ పాలు పోయకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది అని సీఎం హామీ ఇచ్చారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కల్లకుంట్ల కిషన్ రావు గుర్తు పెట్టుకోండి తెలంగాణలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐదేండ్ల కోసం ఎన్నికైనం.. మరో ఐదేళ్లు పదవిలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు పవర్‌లో ఉన్న బీఆర్ఎస్.. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు మన సమస్యలని పట్టించుకోలేదని విమర్శించారు. మూసీ నది ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని.. అభివృద్ధి పనులకు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో పెళ్లాంమొగుళ్ల మాటలు కుడా విన్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అనైతిక పనులు, తప్పులు చేస్తే నోటీసులు ఇవ్వకపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు. దళితలను సీఎం చేస్తానన్న మీ చరిత్రను నేనేలా తూడ్చుతానని.. కేసీఆర్ తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొఖం చెల్లకే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని సూచించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

# ఆహార నమూనాలు సేకరించి నాణ్యతను పరీక్షించాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**- క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించాలని అధికారులకు ఆదేశం**

**- ఫిర్యాదుల కోసం ప్రత్యేక ఫోన్ నంబర్, వెబ్‌సైట్ వెల్లడి**

**మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్**



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు మరియు ఆహార వ్యాపార సంస్థల్లో ఆహార భద్రతా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యతను పరీక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. శనివారం నస్పూర్‌లోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. చంద్రయ్యతో కలిసి నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు అందించే భోజనం మరియు వాణిజ్య సంస్థల్లో విక్రయించే ఆహార పదార్థాల నమూనాలను క్రమం తప్పకుండా సేకరించి నాణ్యత ప్రమాణాలను పరీక్షించాలని స్పష్టం చేశారు. ఆహార పదార్థాల కాలపరిమితి, సంస్థల ట్రేడ్ లైసెన్స్‌లను క్షుణ్ణంగా పరిశీలించాలని, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

?ఆహార పదార్థాల నాణ్యతకు సంబంధించి ప్రజలు ఫిర్యాదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక వసతులను కల్పించిందని కలెక్టర్ తెలిపారు. నాణ్యత లేని ఆహారంపై ఫిర్యాదు చేయాలనుకునే వారు 7981904028 నంబరులో సంప్రదించవచ్చని లేదా ఫ్త్రిజూం://టశింఎశిం.టంయిఖఅ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఫోటోలతో సహా ఫిర్యాదును అప్‌లోడ్ చేయవచ్చని వివరించారు. అలాగే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఫుడ్ సేఫ్టీ విభాగంలో రాతపూర్వకంగా కూడా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు శుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, వసతి గృహాల్లో పౌష్టికాహారం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆహార భద్రతా అధికారులు వాసురామ్, మహేష్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో 'విష' వలయం: పిల్లల ప్రాణాలతో ఇంకెన్నాళ్లు ఈ చెలగాటం?

**- కాగితాలకే పరిమితమైన మెనూ.. పక్కదారి పడుతున్న పౌష్టికాహారం**

**- బెల్లంపల్లి ఘటన జిల్లా హాస్టళ్ల దుస్థితికి నిదర్శనం**

**మంచిర్యాల జిల్లా/ మంచిర్యాల /ఫిబ్రవరి 7 /అక్షరం న్యూస్ -**



బెల్లంపల్లి పట్టణంలోని సమీకృత బాలికల వసతి గృహంలో శుక్రవారం చోటుచేసుకున్న ఆహార విషబాధ (ఫుడ్ పాయిజనింగ్) ఘటన జిల్లావ్యాప్తంగా కలకలం రేపింది. 20 మందికి పైగా విద్యార్థినులు ఆసుపత్రి పాలవ్వడం కేవలం ఒక ప్రమాదం మాత్రమే కాదు, జిల్లాలోని వసతి గృహాల నిర్వహణలో ఉన్న లోపాలకు సజీవ సాక్ష్యం. నిరుపేద విద్యార్థులకు అండగా ఉండాల్సిన వసతి గృహాలు, నేడు కలుషిత ఆహారానికి నిలయాలుగా మారుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**మెనూ మాయం.. పౌష్టికాహారం దూరం:**

ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రతిరోజూ పక్కాగా ఒక మెనూను నిర్ణయించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అది కాగితాలకే పరిమితమవుతోంది. నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించకపోవడంతో విద్యార్థుల్లో పౌష్టికాహార లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ఫలితంగా విద్యార్థులు తరచూ నీరసించిపోవడం, రోగనిరోధక శక్తి తగ్గి పలు ఆరోగ్య సమస్యల బారిన పడటం ఆందోళన కలిగిస్తోంది. పెరుగుతున్న వయసులో పిల్లలకు అందాల్సిన బలవర్ధకమైన ఆహారం పక్కదారి పడుతుండటంతో వారి శారీరక, మానసిక ఎదుగుదలపై తీవ్ర ప్రభావం పడుతోంది.

?నిలదీస్తే వేధింపులు.. రికార్డుల్లో మాయాజాలం:

నాణ్యమైన భోజనం అందించాలని ప్రశ్నించే విద్యార్థులపై సిబ్బంది ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు విస్మయానికి గురిచేస్తున్నాయి. మరోవైపు, హాస్టళ్లలో ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే రికార్డుల్లో ఎక్కువ మందిని చూపిస్తూ, సరఫరాదారుల నుంచి అక్రమంగా లాభాలు పొందుతున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ 'కాసుల' కక్కుర్తి వల్ల ప్రభుత్వానికి ఆర్థిక నష్టం వాటిల్లడమే కాకుండా, విద్యార్థులకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతోంది.

పరిష్కారం ఎక్కడ?

వసతి గృహాల నిర్వహణలో పారదర్శకత రావాలంటే కేవలం నోటీసులతో సరిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ఆహార భద్రతా అధికారులు కనీసం 15 రోజులకు ఒకసారి ప్రతి హాస్టల్‌ను తనిఖీ చేయాలి. జిల్లా స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వంటశాలల నాణ్యతను స్వయంగా పరిశీలించి మెనూ సక్రమంగా అమలయ్యేలా చూడాలి. ఇకనైనా జిల్లా యంత్రాంగం మేల్కొని వసతి గృహాల వ్యవస్థను ప్రక్షాళన చేయకపోతే, ఇలాంటి ఘటనలు మరిన్ని జరిగే ప్రమాదం ఉందని విద్యావేత్తలు, తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు.

# బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ ఘటన ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం

**-: ఎమ్మెల్సీ మల్క కొమరయ్యలి**

**-బెల్లంపల్లి ఆస్పత్రిలో అస్వస్థతకు గురైన విద్యార్థినుల పరామర్శ**

**- సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి / ఫిబ్రవరి 7 / అక్షరం న్యూస్**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని ప్రభుత్వ సమీకృత బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ చోటుచేసుకోవడం అధికారుల పర్యవేక్షణ లోపానికి మరియు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మండిపడ్డారు. వసతి గృహంలో కలుషిత ఆహారం తిని సుమారు 20 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురికాగా, వారిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే శనివారం ఎమ్మెల్సీ హుటాహుటిన ఆస్పత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు.

అధికారుల పర్యవేక్షణ లోపంపై ఆగ్రహం:

విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ, వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ మరియు వైద్యులను ఆదేశించారు. అనంతరం జిల్లా సబ్ కలెక్టర్ మనోజ్‌తో ఫోన్‌లో మాట్లాడి ఘటనపై పూర్తి వివరాలు కోరారు. "ప్రభుత్వ వసతి గృహాల్లో తరచూ ఇలాంటి ఘటనలు ఎందుకు జరుగుతున్నాయి? అధికారుల పర్యవేక్షణ ఎందుకు లోపిస్తోంది?" అని ఆయన నిలదీశారు. నిర్లక్ష్యానికి కారణమైన అంశాలపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే పూర్తి నివేదికను హెల్త్ డైరెక్టర్‌కు పంపాలని స్పష్టం చేశారు.

పిల్లల ప్రాణాలతో చెలగాటం వద్దు:

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రాణాల పట్ల ప్రభుత్వానికి కనీస బాధ్యత లేదని విమర్శించారు. వసతి గృహాలపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులను తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి, వారు త్వరగా కోలుకునేలా చూడాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.

# బాలికల ఆరోగ్య భద్రతపై రాజీ పడేది లేదు: ఎమ్మెల్యే గడ్డం వినోద్

## ఫుడ్ పాయిజన్ ఘటనలో అస్వస్థతకు గురైన విద్యార్థినులను ఆస్పత్రిలో పరామర్శ

## సమీకృత బాలికల వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ... బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశం

**మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి / ఫిబ్రవరి 7 /అక్షరం న్యూస్**



బెల్లంపల్లి పట్టణంలోని సమీకృత బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ కు గురై అస్వస్థతతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పరామర్శించారు.సుమారు 20 మంది బాలికలు అస్వస్థతకు గురైన విషయం తెలియగానే ఆయన హుటాహుటిన ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకున్నారు.ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికల ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అత్యుత్తమ వైద్యం అందించాలని, చికిత్సలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని వైద్యులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఈ ఘటనపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అధికారులను అప్రమత్తం చేయాలని కలెక్టర్‌ను కోరారు. సబ్ కలెక్టర్ మనోజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని బాలికల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించారు.

ఆస్పత్రి సందర్శన అనంతరం ఎమ్మెల్యే నేరుగా సమీకృత బాలికల వసతి గృహానికి వెళ్లారు. అక్కడి వంటశాల, భోజన తయారీ విధానం, ఆహార నాణ్యత మరియు పరిశుభ్రతను స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "బాలికల ఆరోగ్య భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదు. వసతి గృహాల్లో ఆహార నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి" అని స్పష్టం చేశారు. ఈ ఘటనకు కారణమైన అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రెవెన్యూ అధికారులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -07(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం నామపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి పండుగలో భాగంగా పెద్దమ్మతల్లి- పెద్దిరాజు కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పెద్దమ్మ జాతరలో భాగంగా ఆలయంలోని పెద్దమ్మ, పెద్దిరాజులకు పట్నాలు గీసి, కల్యాణాన్ని జరిపించారు. పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వాహకులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు ఉదయం మహిళలు అంతా కలిసి బోనాలతో గుడికి వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. తమ పిల్లపాపలు, పాడి పంటలు మంచిగా ఉండాలని భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు అప్పగించారు.అనంతరం గావు పట్టుట కార్యక్రమం నిర్వహించారు పెద్దమ్మ తల్లి వేడుకలో ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది

## నోటుకు ఓటును అమ్ముకోవద్దు

**- జాతీయ మానవ హక్కుల పెద్దపల్లి జిల్లా కమిటీ**




**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 7 అక్షరం న్యూస్,**

భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు వజ్ర ఆయుధమని, ఓటును నోటు(డబ్బు)కు అమ్ముకోవద్దని జాతీయ మానవ హక్కుల పెద్దపెల్లి జిల్లా కమిటీ సభ్యులు అన్నారు. అభ్యర్థి ఏ పార్టీ వాడో కాదు.. ఏ పాటి వాడు చూడాలి అన్న కాళోజి మాటలు గుర్తు చేసుకొని ఓటర్లు నేరరాహిత్యం కలిగి, నీతి, నిజాయితీ, సేవా దృక్పథంతో నిస్వార్థంతో పనిచేసే అభ్యర్థులను ఎన్నుకోవాలి అన్నారు. ఎన్నికల రోజు సెలవు దినం కాదని, అధికారాన్ని ఎవరికి అప్పగించాలో నిర్ణయించే పవిత్ర దినమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ' నా ఒక్క ఓటుతో ఏమి మారదు' అనే నిర్లక్ష్యం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందన్నారు. ఓటు అమ్ముకోవడం అంటే భవిష్యత్తును అమ్ముకోవడమేనని డబ్బు తీసుకున్న ఓటరు ప్రశ్నించలేడన్నారు. ఎన్నికలు అంటే ప్రజాస్వామ్య పండుగల ఉండాలి కానీ నేడు డబ్బు పండుగలగా మారిపోయాయని వారు వాపోయారు. ఎన్నికల సంఘం కాగితాలకే పరిమితం వల్ల అభ్యర్థులు విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ పెద్దపెల్లి సుల్తానాబాద్ మంథని మున్సిపాలిటీ ఓటర్లు విజ్ఞతతో ప్రజాస్వామ్య పరిరక్షణకై ఓటు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాతీయ మానవ హక్కుల కమిటీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎజ్జ రాజయ్య తో పాటు జిల్లా అధికార ప్రతినిధి బాపురెడ్డి ఎం రాజేష్. ప్రధాన కార్యదర్శి సందెల శ్రీనివాస్ తో పాటు రాష్ట్ర నాయకులు ఇంజం సాంబశివరావు, జిల్లా నాయకురాలు శ్రీదేవితో పాటు ఇ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

## కోట్లరూపాయలతో పట్టణ అభివృద్ధి బీఆర్ఎస్, బీజేపీలను తరిమి కొట్టండి పెద్దపల్లి ఎమ్మెల్యేవిజయరమణారావు



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్ ;**

పెద్దపల్లి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు స్పష్టం చేశారు. శనివారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలోని 2 వ వార్డు లో పాస్తాం లక్ష్మి , 8వ వార్డులో ఎరుకల కల్పన, 9వ వార్డులో ఎండీ నాదీమ్ లకు మద్దతుగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అదేవిధంగా వివిధ కూడళ్లలో రోడ్డు షో నిర్వహించి రెండేళ్ల తమ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు. అనంతరం మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి పట్టణం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు తీసుకవచ్చామన్నారు. పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోతో పాటు బైపాస్ రోడ్డు మంజూరు చేయించామన్నారు. ప్రధాన హదారులను అభివృద్ధి చేయడంతోపాటు వీధుల్లో సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు నిర్మిస్తున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణపనులు జరుగుతున్నాయని, వాకర్స్ నడిచేందుకు వీలుగా మైదానాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. పట్టణంలోని అన్ని వాడలకు తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. మహిళలకు ఆర్టీసీబస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్, రైతు లకు 2లక్షల వరకు రుణమాఫీచేసి 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు జమచేశామన్నారు. ఆరోగ్య శ్రీద్వారా 10లక్షలవరకు పెంచి ఉచితవైద్యాన్ని అందిస్తుమన్నారు. ఓట్ల సమయంలో వచ్చే బీఆర్ఎస్. బీజేపీ నాయకులను ప్రజలు తరిమి కొట్టాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్నిచూసి ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతిగుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా వార్డుల ఇంచార్జు, కార్యకర్తలతో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## తెర్లు మద్దిలో వారసంత ప్రారంభం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -07(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్‌మండలంలోని తెర్లు మద్ది గ్రామం లో శనివారం గ్రామ, సర్పంచ్‌బైతి దుర్గవ్వ, నవీన్.పంచాయతీ పాలక వర్గం తో స్థానిక నాయకులతో వారసంతను ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెర్లు మద్ది గ్రామానికి చుట్టువైపుల ఉన్న గ్రామాల ప్రజలకు వారసంత అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రతీ ఆదివారం ముస్తాబాద్ మండల కేంద్రంలో జరిగే వారసంతకు ఈ ప్రాంతంలోని ప్రజలు తరలివెళ్లి తమకు కావాల్సిన నిత్యావసర సరుకులు, కూరగాయలు కొనుగోలు చేసుకొని వ్యయప్రయాసాలకు ఓర్చి వెళ్లి వస్తున్నారని అన్నారు. వారసంతను అందుబాటులోకి తేవడంతో ఈ ప్రాంత ప్రజలకు అన్నిరకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వారు అన్నారు.సమీప గ్రామాల రైతులు పండించే కూరగాయలను నేరుగా సంతలో విక్రయించాలన్నారు. వార సంతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు

వివిధ ప్రాంతాల నుంచి వారసంతకు తరలి వచ్చిన వ్యాపారులకు ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యవర్గం. ప్రజలు పాల్గొన్నారు



# కమ్యూనిస్టుల గెలుపు -అభివృద్ధికి మలుపు.

- ఆత్మగౌరవాన్ని గెలిపించుకుందాం.
- నిబద్ధతగా ప్రజలతో ఉండేది కమ్యూనిస్టులే.
- సిపిఐ అభ్యర్థులను గెలిపించండి.
- సిపిఐ జాతీయ నేత డా.కె. నారాయణ.











**భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ ఫిబ్రవరి 7 / అక్షరం న్యూస్ - :**
కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా కార్పోరేషన్ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, సిపిఐ జాతీయ కమీషన్ చైర్మన్ డా.కె. నారాయణ తెలిపారు. కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా ఆయన శనివారం రామవరంలోని 6 డివిజన్లు అయిన బర్మాక్యాంపు, వ్యాన్ బస్తీ, పాత కొత్తగూడెం ఏరియాల్లోని డివిజన్లలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాతో కలిసి రోడ్లు, బస్తీ కార్నర్ మీటింగ్లలో పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎర్రజెండాలతో ఎదురేగి పెద్ద ఎత్తున హారతులు పట్టారు. సిపిఐ జిందాబాంద్, ఎర్రజెండా వర్ధిల్లాలి అంటూ నినాదలు చేయడంతో పాటు పలువురు మహిళలు విజిల్స్ వేస్తూ, డప్పు వాయిద్యాల నడుమ నృత్యాలు చేస్తూ ప్రచారాన్ని ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ 2023వ సం.లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించడం ద్వారానే
పాల్వంచతో కలిపి కార్పోరేషన్ను ఏర్పాటు చేయడం జరిగిందనే విషయాన్ని ఓటర్లకు గుర్తు చేశారు. మూడు దశాబ్దాలుగా ఎన్నికలు జరగని, పాల్వంచకు ఎన్నికలు జరిపించడమే కాకుండా కొత్తగూడెంను కార్పోరేషన్గా మార్చిన ఘనత సిపిఐదే అన్నారు. కార్పోరేషన్ ఎన్నికల వేళ ఊరు పేరు, అడ్రస్ లేని గుంట నక్కలు ఓట్ల కోసం వస్తున్నాయని, అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ ఎన్నికలు ఆత్మగౌరవానికి, అహంకారానికి నడుమ సాగుతున్నాయని, ఓట్ల కోసం కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికలు పూర్తయిన తర్వాత ముఖం చాటేస్తారని, కానీ నిత్యం ప్రజలతో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకునే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే అన్ని విధాలా బాగుంటుందన్నారు. స్థానిక సిపిఐ నేతలే కార్పోరేషన్ ఎన్నికల్లో నిలబడ్డారని, మన వారు, మనతో నిత్యం ఉండే వారిని గెలిపించుకోవడం అంటే మనల్ని మనం గెలిపించుకున్నట్లే అన్నారు. అధికారం ఎటుంటే ఆ పార్టీ కండువాలు కప్పుకునే వారికి ప్రజల ఓట్లు అడిగే నైతిక విలువ లేదని, అధికారం లేని రోజుల్లో ఈ నాయకులుగా చెప్పుకునే వారు ఏ నాడైనా ప్రజలతో మమేకమయ్యారా అని ప్రశ్నించారు. కానీ కమ్యూనిస్టులు అధికారం ఉన్నా లేకున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకుల వెంట ఉంటూ వారి సమస్యల కోసం పోరాటాలు చేస్తారని గుర్తు చేశారు. ఎం ఎల్ ఏ గా కూనంనేని సాంబశివరావు గెలిచిన నాటి నుండి ఈ ప్రాంతాలు ఎంతో అభివృద్ధికి నోచుకున్నాయని, ప్రజా అవసరాలు, సమస్యలపై అవగాహన ఉన్న నాయకులు కాబట్టి ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయలను కల్పిస్తూ, భవిష్యత్ అవసరాలకు ప్రణాళికలు రచిస్తూ ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తూ నిధులు రాబడుతున్నారని తెలిపారు. నూతనంగా జరగబోయే కార్పోరేషన్ పాలనలో పారదర్శకత ఉండాలంటే ఎర్రజెండా అభ్యర్థుల విజయం అవసరమని, తద్వారా అవినీతి రహిత పాలన ప్రజలకు అందుతుందన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ, టిడిపి ప్రజా సంఘాల పోరాటం సత్ఫలితం దిశగా దూసుకుపోతుందని, ఈ కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ ఘన విజయం సాధించి ఎర్ర జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. మనం వేసే ఓటు మన ప్రాంత అభివృద్ధికి ఆధారం కానుందని, ఆ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని, సిపిఐ అభ్యర్థుల ఎన్నికల గుర్తు కంకికొడవలికి ఓటు వేయడం ద్వారా అవినీతిని తావులేకుండా చేసిన వారవుతారని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, నలిగంటి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, ఎస్కే ఫహీమ్, జీ వీరస్వామి, వాసిరెడ్డి మురళీ,వై ఉదయ్ భాస్కర్, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శాంతి శ్రీ, నాయకులు వాకపల్లి హరినాథ్, గోపి కృష్ణ, జహీర్, ఉల్లోజు వెంకట్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జక్కుల గట్టయ్య, కిరణ్, భవాని, నగేష్, కిలార్ ప్రసాద్ పాటు అభ్యర్థులు భూక్య శ్రీనివాస్, మునిగడవ పద్మ, కంచర్ల హిమశ్రీ, ఎర్రబెల్లి శంకర్, కనుకుంట్ల సాహితి, కూరపాటి సుధాకర్, పోలమూరి ధనలక్ష్మీ, పి ఇందిరా ప్రియదర్శిని, వడాల ఆకాంక్ష, మంద నాగలక్ష్మీ, కోలావూరి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ప్రమేయంతోనే విద్యార్థులకు మంచి చదువులు

### బంధన్ కల్ సర్పంచ్ చిగురు నరేష్







**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -07(అక్షరం న్యూస్ )**
తరగతి గదిలో చదివే ప్రతి విద్యార్థి పట్ల వారి తల్లిదండ్రులు ప్రమేయం తప్పకుండా ఉండాలని, విద్యార్థుల చదువు, అలవాట్లను ఎప్పటికప్పుడు వారు గమనించాలని బంధనకల్ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ విద్యార్థుల తల్లి తండ్రుల ను కోరారు శనివారం 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ప్రణాళిక బద్ధంగా చదివి పది ఫలితాల్లో పాఠశాల పేరు నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలపై వారు చదువుపై ప్రత్యేక దృష్టి సాధించాలని విద్యార్థులు అందరూ పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు చూసుకోవాలని విద్యార్థులకు ఫోన్ లు ఇవ్వారాదని వారి తల్లిదండ్రులు కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిగురు నరేష్ పాఠశాల చైర్ పర్సన్ సద్ది మంజుల విద్యార్థుల తల్లిదండ్రులు సీనియర్ ఉపాధ్యాయులు వెంకట గోపాల చారి ఫిజికల్ డైరెక్టర్ పరుశురాం ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్యక్రమాలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్:**
ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రామగిరి మండలం బేగంపేట గ్రామ సర్పంచ్ మంతెన చంటి ఆధ్వర్యంలో 2వ వార్డులో మురికి కాలువ పూడిక తీతతో పాటు ముళ్ల చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ చర్యలతో పారిశుధ్య సమస్యలు తగ్గి, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందెల రేణుక కుమార్, వార్డు సభ్యులు నేదురీ సురేష్ పాల్గొని పనులను పర్యవేక్షించారు.

## బీఆరెస్ నుండి బూడిద సమ్మయ్య సస్పెన్షన్

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్:**
బీఆరెస్ పార్టీ నుండి బూడిద సమ్మయ్యను సస్పెండ్ చేసినట్లు రామగిరి బీఆరెస్ మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవీందర్ శనివారం ప్రకటించారు. ఈమేరకు యైటింక్లైన్ కాలనీ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంకట్రావ్ పల్లి కార్పొరేషన్ లో విలీనం కాగానే బీఆరెస్ గ్రామ కమిటీ రద్దయిందని, కానీ బూడిద సమ్మయ్య తానే అధ్యక్షున్ని అని చెప్పుకుని మోసం చేస్తుండటంతో అతన్ని పార్టీ నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... 15 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బత్తిని స్వరూప భర్త బత్తిని శ్రీనివాస్ ఊసరవెల్లి కంటే ఎక్కువగా రంగులు మారుస్తాడని తెలిపారు. బీఆరెస్, బీజేపీ, కాంగ్రెస్ అన్ని పార్టీలు తిరిగి కార్పొరేటర్ టికెట్ కోసం మళ్ళీ బీఆరెస్ ను సంప్రదించాడని ఊసరవెల్లిలకు తాము టికెట్ ఇచ్చేది లేదని తేల్చి చెప్పడంతో అభ్యర్థి కరువైన కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్నాడని తెలిపారు. 15వ డివిజన్ ఓటర్లు అప్రమత్తంగా ఉండి ఊసరవెల్లి అభ్యర్థికి కాకుండా నిత్యం ప్రజలకు అండగా ఉండే బుర్ర శశికళ ముత్యాలు గౌడ్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశములో రైతుబంధు అధ్యక్షుడు మేదరవేణి కుమార్ యాదవ్, నాయకులు కాపురవేన భాస్కర్, దామెరా శ్రీనివాస్, గద్దల శంకర్, ఊట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

## సిఐఎస్ టెక్నాలజీస్‌లో 11 మంది ఎంపిక

**పెద్దపల్లి ప్రతినిధి ప్రతినిధి ఫిబ్రవరి 7 అక్షరం న్యూస్;**
మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ ఇంజనీరింగ్ విభాగాల్లో చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. క్యాంపస్ ప్లేస్మెంట్స్ జరగకపోయినా, హైదరాబాద్‌కు చెందిన సిఐఎస్ టెక్నాలజీస్ కంపెనీలో కళాశాలకి చెందిన 11 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తడుపునూరి శ్రీనివాస్ తెలిపారు.
ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్, డైరెక్టర్ అడవల్లి నవత మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం చివరి సంవత్సరం చదువుతున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కళాశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.
గత వారంలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్‌లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన 31 మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయని వారు గుర్తు చేశారు.ఈ నెలలో గూగుల్‌తో పాటు ఇతర ప్రముఖ కంపెనీలు కళాశాలకు క్యాంపస్ ప్లేస్మెంట్స్‌కు రానున్నట్లు తెలిపారు. ఈ ప్లేస్మెంట్స్‌లో ఈ సంవత్సరం చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో పాటు, గత సంవత్సరంలో బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులు కూడా పాల్గొనవచ్చని వెల్లడించారు.గత 27 సంవత్సరాలుగా ఎమర్జింగ్ టెక్నాలజీలకు అనుగుణంగా కొత్త



కోర్సులను ప్రవేశపెడుతూ, ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉన్న విభాగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బైపీసీ విద్యార్థుల కోసం బయోటెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్, బయో మెడికల్ సైన్స్ వంటి ఎమర్జింగ్ కోర్సులు నిర్వహిస్తున్న ఏకైక కళాశాల మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలేనని యాజమాన్యం పేర్కొంది.

## గడపగడపకు సిపిఐ జిల్లా నేత సాబీర్ పాషా

### - ఇంటింటి ప్రచారంలో ముందంజ.

**భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / ఫిబ్రవరి 7 / అక్షరం న్యూస్ - :** కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా సిపిఐ నేత ఎస్కే సాబీర పాషా 29వ డివిజన్ అభ్యర్థి మాచర్ల శ్రీనివాస్ విజయాన్ని





కాంక్షిస్తూ శనివారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగగా, ఆయనకు పలు చోట్ల ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ 29వ డివిజన్లో కార్పోరేషన్ వ్యాప్తంగా సిపిఐకి మంచి ఆదరణ లభిస్తోందని, అనుకూల పవనాలు వీస్తున్నాయని, దీంతో ప్రత్యర్థి అభ్యర్థుల్లో గుబులు మొదలైందన్నారు. నిత్యం ప్రజలతో ఉండే సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా తమతమ ప్రాంతాలు అభివృద్ధికి



నోచుకుంటాయన్నారు. ఎన్నికలు కలుషిత వాతావరణంలో సాగుతున్నాయని, ఓటర్లు మంచిచెడులు ఆలోచించాలని తెలిపారు. ఈ ఎన్నికలు మంచి చెడుల మధ్య సాగుతున్నాయని చెప్పారు. కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగురడం ద్వారా అవినీతి రహిత పాలన అందుతుందని చెప్పారు. ఈ ప్రచారంలో మున్నా లక్ష్మీ కుమారి, నేరెళ్ల రమేష్, బత్తుల నాగరాజు, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటి ప్రవాహంపై జీఎం మధుసూదన్ క్షేత్రస్థాయి పరిశీలన

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్ :**
రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లద్నపూర్ భూ నిర్వాసితుల పునరావాస (ఆర్ అండ్ ఆర్) కాలనీలో శనివారం ఆర్జీ–3 జనరల్ మేనేజర్ మధుసూదన్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. వరద నీటి ప్రవాహం, కాలువల సామర్థ్యం, మౌలిక వసతుల పరిస్థితిని నేరుగా పరిశీలించిన ఆయనకు రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు సమస్యను వివరించారు. సీటు క్వార్టర్ల నుంచి లద్నపూర్ (లక్ష్మీనగర్ ప్లాట్స్) గుండా, నూతన లద్నపూర్ ప్లాట్స్ మీదుగా రత్నాపూర్ ప్రాథమిక పాఠశాల సమీపం నుంచి వాగులో కలిసే ప్రధాన కాలువను జీఎం మధుసూదన్ పరిశీలించారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వ కాకుండా, నిరవధికంగా ప్రవహించేలా కాలువ రూపకల్పన ఉందా అనే అంశాన్ని సవివరంగా పరిశీలించారు. అలాగే, ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిర్మించనున్న పాఠశాల భవనం పనుల పురోగతి, విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతులు కల్పించే విధానం, భవనం చుట్టుపక్కల డ్రైనేజీ పరిస్థితిని పరిశీలించారు. రత్నాపూర్ నుండి ఈ నూతన పాఠశాలకు చేరుకునే అప్రోచ్ రోడ్డు పరిస్థితినీ జీఎం దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ ప్రతిమ పీవీరావు అందుకు వీలు గల రహదారిని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. వర్షకాలంలో రహదారిపై నీరు నిలవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జీఎం మధుసూదన్ మాట్లాడుతూ, భూ నిర్వాసితుల కాలనీలో వర్షపు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. కాలువల వెడల్పు సరిపోని ప్రాంతాల్లో అవసరమైన మేరకు విస్తరించి, వరద నీరు ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు పారేలా చర్యలు తీసుకోవాలని సివిల్ డీజీఎం రాజేంద్రప్రసాద్‌కు ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు పటిష్టంగా ఉండాలన్నదే సింగరేణి యాజమాన్య లక్ష్యమని జీఎం స్పష్టం చేశారు. భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసినప్పటికీ సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలు అమలు చేయాలని




అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనతో ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక వసతుల మెరుగుదలపై అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది.

# రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సీపీఎం మద్దతు

**ఎన్‌టీపీసీ జ్యోతినగర్, ఫిబ్రవరి 7: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రానున్న ఫిబ్రవరి 11న జరగనున్న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్‌టీపీసీ, రామగుండం ప్రాంతానికి చెందిన డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) --- సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటించింది.
ఈ మేరకు గురువారం ఎన్‌టీపీసీ సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన ఏరియా కమిటీ సమావేశంలో పార్టీ ఏరియా కార్యదర్శి ఎం. రామాచారి మాట్లాడుతూ, ఎన్నికల్లో సీపీఎం నాలుగు డివిజన్లలో (2, 35, 36, 37) నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు.
అయితే ఎమ్మెల్యే ముక్కాన్సింగ్ సీపీఎం నాయకత్వంతో సంప్రదించి కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరడంతో పాటు, సీపీఎం పార్టీకి ఒక కో--ఆప్షన్ సభ్యుడిని ఇస్తామని హామీ ఇవ్వడంతో 2, 35, 36 డివిజన్లలో సీపీఎం అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకుని, 37వ డివిజన్‌లో మాత్రం పోటీలో కొనసాగుతున్నట్లు వెల్లడించారు.
ఎన్‌టీపీసీ, రామగుండం ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ పనులు ప్రస్తుతం ప్రారంభమయ్యాయని, అవి పూర్తిస్థాయిలో పూర్తవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులు కొనసాగాలన్న ఉద్దేశంతోనే కాంగ్రెస్ అభ్యర్థులకు సీపీఎం మద్దతు ఇస్తున్నామని, వారి గెలుపు కోసం పూర్తిగా సహకరిస్తామని తెలిపారు.
ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్. బిక్షపతి, ఏరియా కమిటీ సభ్యులు గీట్ల లక్ష్మారెడ్డి, గుండు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.




# నగరపాలక సంస్థలు ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల సౌలభ్యార్థం ఎన్ టి పి సి (టి టి ఎస్) ఎంప్లాయీ డెవలప్మెంట్ సెంటర్ లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్ లో మొదటి రోజైన శనివారం అన్ని డివిజన్ లకు కలిపి 116 ఓట్లు పోలయ్యాయి . ధరఖాస్తు చేసుకున్నవారితో పాటు కొత్తగా ధరఖాస్తు చేసుకునే వారు సైతం ఆఖరి రోజైన ఫిబ్రవరి 8 ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్ సందర్శించి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కోరారు.

# పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అందజేత

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్:**
రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను శనివారం బాధితులకు అందజేసిన రామగిరి ఎస్ఐ తాడవేన శ్రీనివాస్. రామగిరి మండలం
సెంటినరి కాలనీ కి చెందిన గట్ల సంపత్ రెడ్డి, బేగంపేట గ్రామానికి చెందిన గాజుల శైలజ, లక్కేపూర్ గ్రామానికి చెందిన ఈసంపల్లి సురేష్ యొక్క మిస్సయిన ముగ్గురి ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వారికి అందజేయడం జరిగినది. ఎవరైనా మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న ఎడల సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేసినచో వారి యొక్క ఫోన్లను ట్రే చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని రామగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ టీ శ్రీనివాస్ తెలిపారు.



# మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఫిబ్రవరి 07:**
ప్రభుత్వ పాఠశాలలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల మాదిరిగానే మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సైతం జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని టీఎస్ ఎం ఎస్ టీ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోమటి మోహన్ రావు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో మోడల్ స్కూల్ టీచర్స్ ఫేడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శనివారం టీఎస్ ఎం ఎస్ టీ ఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఎస్ ఎం ఎస్ టీ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోమటి మోహన్ రావు మట్లాడుతూ టిజిటి టీచర్లకు నోషనల్ సర్వీస్ ను జూన్ 2013 నుంచి వర్తింపజేసి, జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం కల్పించడంతో పాటు కారుణ్య నియామకాలను చేపట్టడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయులు జయశ్రీ, రుద్రమదేవి, షహనా సుల్తానా, వినీల, సౌజన్యప్రియ, కందగట్ల గణేష్. దారం శ్రీను, శశికుమారి, మాలతి, సురేఖ, రేణుక, లలిత, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలించిన పెద్దపల్లి డీసీపీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తో కలిసి అశోక్ నగర్, రమేష్ నగర్, చంద్ర శేఖర్, 7 ఎల్ ఈ పి, తదితర పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న భద్రతా చర్యలపై, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, సిబ్బంది కేటాయింపు వంటి అంశాలను డీసీపీ అధికారులతో చర్చించారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిబంధనలు ఖచ్చితంగా పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ కు వచ్చే ఓటర్లకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు.



# పరామర్శ



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/ఫిబ్రవరి-07(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో కోలా పర్శరాములు మాతృమూర్తి గత 9 రోజుల క్రితం మృతి చెందడం తో వారి కుటుంబాన్ని ముస్తాబాద్ మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు పరామర్శించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు వారితో పాటు మాజీ ఎంపీటీసీ పరిపాక శ్రీనివాస్, మోహినికుంట గ్రామ శాఖ అధ్యక్షులు నారాయనోజ్ సతీష్, రాజం రాజేశం యాదవ్ లు పాల్గొన్నారు

# యూనియన్ బ్యాంక్ సర్వీస్ పాయింట్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**- సర్పంచ్ మంతెన చంటి**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం బేగంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ సర్వీస్ పాయింట్ సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ మంతెన చంటి కోరారు. శనివారం నరెడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యూనియన్ బ్యాంక్ సర్వీస్ పాయింట్ ను సర్పంచ్ ప్రారంభించారు. ఈ యొక్క సర్వీస్ పాయింట్ ద్వారా పెన్షన్ డబ్బులు మరియు రైతులు డబ్బులను తీసుకోవడం మరియు వెయ్యడం చేయవచ్చు కావున బేగంపేట గ్రామ ప్రజలందరూ ఈ యొక్క సర్వీస్ పాయింట్ ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్, లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి, బేగంపేట ఉపసర్పంచ్ సందెల రేణుక కుమారస్వామి, వార్డు సభ్యులు కొత్తూరు వాణి మోహన్, వివో సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్జీ-3 జీఎంను సన్మానించిన రత్నాపూర్ సర్పంచ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్ :**
రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్జీ–3 జీఎం సుంకర మధుసూదన్ ను సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈయన రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మురికి కాలువ నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయడానికి ఫీల్డ్ విజిట్ చేశారు.

# సాధారణ ఎన్నికలపై ప్రెసీడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన కమిషనర్.

**కరీంనగర్/జమ్మికుంట/ఫిబ్రవరి 07/అక్షరం న్యూస్:**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రెసీడింగ్ అధికారులకు రెండోవ సాధారణ ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నికలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జితేందర్ రెడ్డి, జిల్లా వ్యయ పరిశీలకులు మనోహర్ లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, మున్సిపల్ వారు మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ఈ 2వ సాధారణ ఎన్నికలు సజావుగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, రఫీ లతో పాటుపలువురు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో విజయం కాంగ్రెస్ దే

**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎనగంటి నవీన్ గౌడ్**

**కాల్వ శ్రీరాంపూర్/ ఫిబ్రవరి 7/ అక్షరం న్యూస్:**

మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి అన్ని మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలని అందిస్తున్న మహోన్నతమైన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎనగంటి నవీన్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిని చూసి ముఖ్యంగా వారు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై వివిధ పార్టీల ప్రజల కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు అంతే కాకుండా పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పేద ప్రజల ఆశాజ్యోతి నిరంతర ప్రజా సేవకుడు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి ద్వేయంగా పనిచేస్తూ పెద్దపల్లి నియోజకవర్గాన్ని విజయంతో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక బస్సు డిపో ఇందిరమ్మ ఇల్లు ఉచిత సన్నబియ్యం గృహ జ్యోతి రేషన్ కార్డులు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని తపనతో ఐటిఐ మరియు కాలేజ్ గ్రౌండ్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేటువంటి ప్రతి సంక్షేమ పథకం నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ఇంటింటికి చేరేలా నిరంతర కృషివలుడు ఎమ్మెల్యే విజయరమణారావు కావున పెద్దపల్లి పట్టణ ప్రజలందరూ ముఖ్యమంత్రివర్యులు మరియు ఎమ్మెల్యే విజ్జన్న చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ఆలోచించి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠంపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడేలా కాంగ్రెస్ పార్టీ సైనికులందరూ పార్టీ గెలిపే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేయాలన్నారు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెళుతున్న నిరంతర ప్రజా సేవకుడు ఎమ్మెల్యే విజ్జన్నకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అహర్నిశలు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపిస్తున్నామన్నారు



# సీనియర్ ఫోటోగ్రాఫర్ తూర్పాటి శివలింగమూర్తి మృతి



**పెద్దపల్లి ప్రతినిధి ఫ్రిబవరి 07 అక్షరం న్యూస్;**
పెద్దపల్లి పట్టణానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ తూర్పాటి శివలింగమూర్తి శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద మూర్తి ఫోటో స్టూడియోను 1970లోనే స్థాపించి, స్థానికంగా ఎంతోమందికి ఫోటోగ్రఫిని కళను నేర్పించి, ఎంతోమందికి జీవనోపాదిని అందించారు. శివలింగమూర్తి దగ్గర ఫోటోగ్రఫీ నేర్చుకున్న వాళ్ళు ఉమ్మడి కరీంనగర్,అదిలాబాద్, వరంగల్ జిల్లాలలో ప్రముఖ ఫోటోగ్రాఫర్స్‌గా స్థిరపడ్డారు. తన ఫోటోగ్రఫీ నైపుణ్యాలతో వ్యక్తిత్వంతో క్రమశిక్షణతో నిబద్ధతతో 50 ఏళ్ల పాటు ఫోటోగ్రఫీ రంగానికి సేవ మరవలేదని రాష్ట్ర, జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు గుర్తు చేసుకున్నారు. ఇంతటి మహోన్నత వ్యక్తి అందరిని వదిలి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడం ఫోటోగ్రఫీ రంగానికి తీరనిలోటుని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపన్ని తెలిపారు.

# మాయమాటలతో మోసం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ

**- ప్రజలను కడుపులో పెట్టుకున్న కేసీఆర్**
**- రామగుండం లో రాక్షస పాలన**
**ఎన్నికల్లో బీఆర్ఎస్ ను దీవించండి**
**- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



కాంగ్రెస్ అబద్ధపు హామీలతో అధికారం లోకి వచ్చి ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నదని, ఆరు గ్యారంటీలు ఏమయ్యాయని
ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు.
రామగుండం కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ గారు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ 48, 9, 39,11, 43, 42,13, 55, 57 డివిజన్ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు మాట్లాడుతూ... ప్రజలను మట్టసం చేసి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. మట్టసం కాంగ్రెస్ పార్టీ డిఎన్ఎలో ఉందన్నారు. రామగుండం రాక్షస పాలన నడుస్తోందని పెద వ్యాపారులు ఇల్లను కుల్చి వారిని రోడ్డుపై పడేశారన్నారు.గత రెండు సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గం లో జరిగింది విధ్వంసం ప్రశ్నిస్తే కేసులు ఎదిరిస్తే బెదిరింపులేనని ఇక్కడ జరిగింది ఎమిలేదన్నారు. రామగుండం లో అభివృద్ధి పేరిట జరుగుతున్నది విధ్వంసం ... రాత్రి పూట దొంగలాగా మైసమ్మ దేవాలయాలు దుకణాలు కుల్చడం ఇక్కడ నిత్యం జరుగుతుందన్నారు. రామగుండం లో నియంత పాలన పోవాలంటే బీ.ఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమవుతుందన్నారు. రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ నియంతలగా వ్యవహరిస్తూ ఎన్నికల్లో గెలువలేక బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీసులతో బెదిరింపులు చేస్తూ విత్ డ్రాలు చేయుంచారన్నారు
చిరు వ్యాపారుల దుకణాలును కుల్చి వారిని రోడ్డుపై పడేశాన్నారు. ప్రశ్నిస్తే కేసులు నీలదిస్తే దాడులు చేయడం ఇక్కడ జరుగుతుందన్నారు.అబద్దాలకు మట్టసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదన్నారు. ఎన్నికల సమ యంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశా
లలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మోసం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ ని అభ్యర్థులను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు గోపు అయులయ్య యాదవ్ పెంట రాజేష్ నడిపెల్లి మురళీధర్ రావు పర్లపల్లి రవి నారాయణదాసు మారుతి పార్టీ అభ్యర్థులు కోలుగూరి సాయి కుమార్ ( చింటూ) కటుకు స్వప్న చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు



# పెగడపల్లి లో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు



**కాల్వ శ్రీరాంపూర్ / ఫిబ్రవరి 7/ అక్షరం న్యూస్:**
పశు సంవర్ధక శాఖ సహకారంతో శనివారం మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఉచిత పశు వైద్య శిబిరాన్ని డాక్టర్లు నళిని, అమృత్ కుమార్ మరియు గ్రామ సర్పంచ్ అరెల్లి రమేష్, ఉప సర్పంచ్ పత్తి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించినారు ఈ శిబిరంలో దాదాపు 60 మంది రైతులు తమ పశువులకు ఉచితంగా వైద్య సేవలు వినియోగించుకున్నారు ఉచిత వైద్యం తో పాటు ఉచిత మందులు కూడా అందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల కళాశాల అధ్యాపకులు డాక్టర్ దినేష్, డాక్టర్ జి సురేష్, సునీత గౌడ్,అశోక్ జే వి ఓ పాషా, సురేష్,నక్కల శ్రీనివాస్, గోపాల మిత్రులు వంశీ,సారయ్య , తదితరులు పాల్గొన్నారు

# జనగామను వీడిన పులి.... సిద్దిపేట జిల్లాలోకి ప్రవేశం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 07:**
మూడు రోజులుగా జనగామ జిల్లా ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేసిన పెద్ద పులి సిద్దిపేట జిల్లాలోకి ప్రవేశించిందని డీఎఫ్ఏ లావణ్య వెల్లడించారు. గురువారం అర్ధరాత్రి రఘునాథపల్లి మండలంలో సంచరించిన పులి శుక్రవారం అర్ధరాత్రి నర్మెట్ట మండలం మీదుగా సిద్దిపేట జిల్లాలోకి వెళ్లిందని తెలిపారు. ఏదేమైనా పులి చిక్కేంత వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# చీకటి బతుకుల్లో 'చూపు'రేఖ... పేదల కళ్లలో ఆనందపు కాంతులు..!

## లయన్స్ క్లబ్ విజన్ కేర్ సేవలకు చల్మెడ ఆనందరావు ఆసుపత్రి ఘన సన్మానం

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 7 అక్షరం న్యూస్;**




కళ్లు లేనిదే లోకం లేదు.. ఆ కళ్లకు వెలుగునివ్వడమే పరమావధిగా సాగుతోంది లయన్స్ క్లబ్ విజన్ కేర్ ప్రస్థానం.పేదరికంలో మగ్గుతూ,కంటి చూపు కోల్పోయి అంధకారంలో ఉన్న వేలాది మంది జీవితాల్లో ఈ సంస్థ కొత్త ఆశలను చిగురింపజేస్తోంది. లయన్స్ క్లబ్ అందిస్తున్న ఈ నిరుపమాన సేవలను గుర్తించిన చల్మెడ ఆనందరావు మెడికల్ కళాశాల ఁ ఆసుపత్రి యాజమాన్యం,శనివారం నాడు క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతను చాటుకుంది.
సేవయే మార్గం..వెలుగే లక్ష్యం కొనసాగుతుంది.
ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు,నేత్రవైద్య సహాయకులు పూదరి దత్తాగౌడ్ మాట్లాడుతూ సంస్థ సేవా స్ఫూర్తిని వివరించారు.. ఉచిత శస్త్ర చికిత్సలు ఉమ్మడి కరీంనగర్,అదిలాబాద్ జిల్లాల నుండి ప్రతి నెలా సుమారు 240 మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు.అత్యాధునిక సాంకేతికతతో ఎటువంటి కోత,కుట్టు లేని 'ఫాకో' పద్ధతిలో అత్యాధునిక చికిత్స అందిస్తున్నారు. దీనివల్ల రోగులు కేవలం 10 రోజుల్లోనే కోలుకుని తమ పనుల్లో నిమగ్నమవ్వచ్చు. కేవలం ఆపరేషన్ మాత్రమే కాదు.. మారుమూల ప్రాంతాల నుండి వచ్చే పేదలకు ఉచిత రవాణా, భోజన సౌకర్యాలు కల్పిస్తూ అండగా నిలుస్తున్నారు. చూపు తిరిగి రావడంతో కళ్లలో వెలుగు మాత్రమే కాదు.. ఆ కుటుంబాల్లో మళ్లీ జీవనోపాధి దొరుకుతుందన్న ఆశ నిండుతోంది.ఆ సంతృప్తే మాకు అసలైన పురస్కారం." అని పూదరి దత్తాగౌడ్ అన్నారు.
మానవత్వానికి మారుపేరు
కేవలం కంటి చూపు మాత్రమే కాకుండా, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడే నిరుపేదలకు కూడా అవసరమైన ఉచిత శస్త్ర చికిత్సలు అందిస్తూ లయన్స్ క్లబ్ మానవత్వాన్ని చాటుకుంటోంది. సమాజంలో ఆరోగ్యం అన్నది అందరికీ అందాలన్న ఉద్దేశంతో వైద్యులు, క్లబ్ ప్రతినిధులు సమన్వయంతో చేస్తున్న ఈ కృషిని ఆసుపత్రి యాజమాన్యం కొనియాడింది.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ.. సమాజం పట్ల బాధ్యతగా లయన్స్ క్లబ్ చేస్తున్న ఈ పనులు అందరికీ ఆదర్శప్రాయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో చల్మెడ్ ఆనందరావు మెడికల్ కళశాల డైరెక్టర్ డా.సూర్యనారాయణ రెడ్డి,ప్రిన్సిపాల్ డా.సయ్యద్ ఆసిమ్ అలీ,సూపరిండెంట్ డా.రామకృష్ణ ప్రసాద్,నేత్రవైద్య విభాగదిపతి డా.రఘు,డా.అనిల్ కుమార్,డా.సింధు సులేఖ,డా.లక్ష్మీప్రసన్న,డా.శ్రావణ్ పాల్గొన్నారు.

# 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొనాలి

**కార్మిక వ్యతిరేక బిజెపికి తగిన బుద్ధి చెప్పాలి..**
**ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ పిలుపు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ 2019 నుంచి ఇప్పటివరకు 11 సార్లు సమ్మె చేసిన కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నేత సిహెచ్ ఉపేందర్ అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి తెచ్చుకున్న హక్కులను పెట్టుబడిదారుల కోసం బిజెపి ప్రభుత్వం తాకట్టు పెట్టి కొత్త కోడులను ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. దీనివల్ల కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 44 చట్టాలను నాలుగు కోడలుగా మార్చి పెట్టుబడిదారులకు ప్రైవేట్ కంపెనీలకు అనుకూలంగా మార్చి వేసిందని, ఈ విధానం బిజెపి ప్రభుత్వం గత ఏడు సంవత్సరాలుగా మెల్లమెల్లగా అమలు చేస్తున్నదని అన్నారు. ఎన్నిసార్లు సమ్మె పిలుపు ఇచ్చిన ఒక్కసారి కూడా చర్చలకు రాలేదని ఆయన ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులు అంటే ఈ బీజేపీ ప్రభుత్వానికి చిన్న చూపు అని, కార్మిక వర్గం తమ నీతి నిజాయితీని పోరాట పట్టి పైన నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కొత్త చట్టాల వల్ల 100 మంది ఉంటేనే యూనియన్లు పెట్టుకోవాలని, సమ్మె నోటీసు ఇవ్వాలంటే రెండు నెలలు ఆగాలని, అరవింద్ స్వామి కూడా వేతనం కిందనే జమ చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని అన్నారు। రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని బొగ్గు గని కార్మికులు ఎన్టిపిసి ఉద్యోగులు కార్మికులు కాంట్రాక్టు కార్మికులు అందరూ సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు . ఏఐటీయూసీ నేత కడారి అనిల్ కుమార్ మాట్లాడుతూ కొత్త చట్టాలను మార్చడంపై బిజెపి ప్రభుత్వం కేవలం యజమాన్యాలతో మాట్లాడిందని, కార్మిక నాయకులతో సంప్రదింపులు జరపలేదని వారికి అనుకూలమైన విధానాలనే అమలు చేస్తుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు చిలుక శంకర్ జి లక్ష్మారెడ్డి భూమలచెందర్ ఇజ్జగిరి భూమయ్య భూషణం డి సత్యం జి రాజయ్య, జమీల్ ఎండి యాకూబ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు



# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి-07 అక్షరం న్యూస్;
సమాచార ,పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు 28-02-2026 తో ముగియనున్నందున, అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం సమాచార మరియు ప్రజాసంబంధాల కమిషనర్, హైదరాబాద్ వారికి పంపించాలని సూచించారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి సమర్పించాలన్నారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార ,పౌర సంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిల జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డు కోసం ఆన్ లైన్ దరఖాస్తుల సమర్పణ తేదీ 09-02-2026 నుంచి ప్రారంభం అవుతుందని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతో మాత్రమే

# మున్సిపాలిటీ అభివృద్ధి చెందటానికి మార్గం ...

- **2, 4,19 వ వార్డుల ప్రచారంలో మద్దినేని స్వర్ణకుమారి మల్లిబాబు యాదవ్ ..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్)

అధికార పార్టీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే ప్రభుత్వం నుండి అధిక నిధులు రావడం జరుగుతుందని, స్థానిక మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందని, కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించవలసిందిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్ ఓటర్లను ఉద్దేశించి పిలుపునిచ్చారు. తొలిసారి జరిగే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచార పర్వం వివిధ రాజకీయపక్షాల నడుమ జోరుగా సాగు తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అభివృద్ధి మంత్రంతో ప్రచారం నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా శనివారం నాడు మద్దినేని స్వర్ణ కుమారి, మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 2,వ వార్డ్ ఏనుగు స్వరూప, 4వ వార్డు బోయిన కుమారి 19వ వార్డు మల్లాది శిరీష ల గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమం ముమ్మరంగా సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా 12 గ్రామాలను



ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పాటు చేయించిన ఘనత మన మంత్రి మనందరి ఆప్తుడు పొంగులేటి శ్రీనన్న వలనే సాధ్యపడిందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అహంకారంతో, అవినీతితో తెలంగాణ తల్లిని అగౌరవపరిచిందని, పేద



ప్రజల సంక్షేమాన్ని విస్మరించి తెలంగాణ ఏర్పడక ముందు మూడు లక్షల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పులుగా చూపించి నిలువు దోపిడీ చేసిందని, ఇన్నాళ్లు అభివృద్ధి చేయలేని వారు ఈరోజు వచ్చి అభివృద్ధి చేస్తామంటే నమ్మవద్దని, చేపల చెరువు వద్ద దొంగ జపం చేసిన కొంగ మాదిరిగా బిఆర్ఎస్ ప్రచారం చేస్తుందని ఈ నియోజకవర్గం లో అన్నింటికంటే ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా మంజూరయ్యాయని, ఎన్నికల అనంతరం రాజీవ్ గృహకల్ప, ప్రాంతాన్ని, గొల్లగూడెం ముత్తగూడెం బారుగూడెం గ్రామాలను శీనన్న ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఎర్రజెండా సోదరులు కూడా ఆలోచించాలని, ఏనాటికైనా మత విద్వేషాలకు మనమంతా వ్యతిరేకమేనని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుల అభ్యర్థులు ఏనుగు స్వరూప,బోయిన కుమారి, మల్లాది శిరీష, నాయకులు బోయిన సంగయ్య మల్లాది మల్లయ్య, ఏనుగు మహేష్, చేతుల నాగేశ్వరరావు, మెండే వెంకటేష్, గజ్జి సూరిబాబు, తుప్పాటి రవికుమార్ కన్నెబోయిన సీతారాములు, చీకటి శ్రీను,కళా రెడ్డి సత్యనారాయణ, రాజేష్ కిషోర్ రెడ్డి, బోయిన సాయికుమార, మోషన్ ఖాన్ వెంకటేష్ యాదవ్ ప్రతాప్ మరియు తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# దళితుల పొలాలపై కాలువ నీళ్లు



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 07(అక్షరం న్యూస్)

ఇలాంటి సమాచారం లేకుండానే రాత్రికి రాత్రి1 ఎల్ కాల్వకు గండిపెట్టి రెండు పిట్ల వెడల్పు పైపు వేసి ఉద్దేశపూర్వకంగానే దళితుల పొలాల పై నీళ్లు వదిలారని ఆవేదన వ్యక్తం చేసిన పయనం స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండలంలోని కొమిర గ్రామంలో డి 86 కాల్వ నుండి 44 ఎల్ ఉపకాల్వ 1 ఎల్ రెండవ డిస్ట్రిబ్యూటర్ దగ్గర మేకల వాణి కుంట నీరు అందించడం కోసం గురువారం సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ఇద్దరు కలిసి చెప్పకుండానే కాలువకు గండి పెట్టి పెద్ద పైపు ద్వారా చెరువులకు నీళ్లు వదిలారని దానిద్వారా అదేరోజు సాయంత్రం వరి పొలాలకు పిండి బస్తాలు చల్లుకోవడం జరిగిందని నీళ్లు ఇరవడం ద్వారా పిండి బస్తాలు మొత్తం వెళ్లిపోవడం జరిగిందని అదేవిధంగా పొలాల గట్లు పూర్తిగా తెగిపోవడం అదేవిధంగా దళితులకు సంబంధించిన నాలుగుబావులలో నీళ్లు చేరి బావులు ధరలు కూలి మోటార్లను ఇరుక్కుపోవడం జరిగిందని అదేవిధంగా కొంతమంది మోటర్లు కూడా నీళ్లలో మునిగిపోవడం జరిగిందని ఇది ఉద్దేశపూర్వకంగానే చేసిన పనిని దళితులు ఆవేదన వ్యక్తం చేశారు దీనిపై శనివారం సంఘటన స్థలానికి చేరుకొని లబోదిబోమని మొత్తుకున్నారు దీంతో స్పందించిన సర్పంచ్ ఉప సర్పంచ్ చెప్పకుండా చేయడం పొరపాటేనని దాన్ని తొలగిస్తామని చెప్పడంతో గొడవసద్దుమణిగిందని పలువురు తెలిపారు ఎలాంటి సమాచారం లేకుండా కాలువకు గండి పెట్టడం ఏమిటని ఎస్సారెస్పీ అధికారులు వివరాలను సేకరిస్తున్నట్టు తెలిపారు





# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి-అభివృద్ధికి పట్టం కట్టండి..

- **మంత్రులు తుమ్మల,పొన్నం,నవీన్,ప్రణవ్.**
- **హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తున్నాం..**
- **కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలకు జనం పట్టం కడతారు.**
- **జూబ్లిహిల్స్ తీర్పే మున్సిపల్ లో రిపీట్ కాబోతుంది.**
- **హుజూరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..**

కరీంనగర్/ హుజురాబాద్/ ఫిబ్రవరి 07/ అక్షరం న్యూస్:

హుజూరాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,హుజూరాబాద్ జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో మంచి మెజారిటీతో విజయం సాధించబోతున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా కార్నర్ మీటింగ్ లో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోపే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్ సౌకర్యాన్ని,గృహలక్ష్మీ పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,కలలు నిజం చేసే ఇందిరమ్మ ఇళు ్ల,పేదల సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వంగా పేదలకు ఉచిత సన్న బియ్యాన్ని అందజేశామని ఇలాంటి సంక్షేమ పథకాలతో దేశంలోనే సంక్షేమ పథకాలను అమలులో ఆదర్శంగా నిలిచామని,ఇలాంటి పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు రాష్ట్రం అంతటా అన్ని ఎన్నికల్లో ఆదరిస్తున్నారని అన్నారు.రాబోయే కాలంలో హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తే మరిన్ని నిధులు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని,మిగిలిందల్లా అభ్యర్థుల గెలుపే మిగిలిందని అన్నారు.నియోజకవర్గ ఇంచార్జిగా ప్రణవ్ మంచి పనులు చేస్తున్నాడని,ఇక్కడి ఎమ్మెల్యే చిల్లర వేషాలతో హుజూరాబాద్ అభివృద్ధికి విరోధకుడిగా నిలుస్తున్నాడని అన్నారు.గతంలో ఎంపీ గా ఈ ప్రాంతానికి సేవ చేసిన వ్యక్తిగా ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.రాబోయే 3 ఏళ్లలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ నుండి భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





## బిజెపి కార్యకర్త వినూత్నంగా ఎన్నికల ప్రచారం



కరీంనగర్/జమ్మికుంట/ఫిబ్రవరి 07/అక్షరం న్యూస్:

జమ్మికుంటకు చెందిన బొజ్జ శరత్ కుమార్ జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికలలో భాజపా పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులకు అండగా బొజ్జ శరత్ కుమార్ తమ విన్నూత్న రీతిలో ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి) కార్యకర్త హిందూ జాతీయవాదం, సాంస్కృతిక సంప్రదాయానికి విలువలు, దృఢమైన జాతీయ రక్షణ వంటి భావజాలాలతో పనిచేస్తారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా గుర్తింపు పొందిన బా జా పా. కేంద్రంలో , అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. వీరు జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఎన్డీఏ సిద్ధాంతాలను ప్రచారం చేస్తూ... భారతీయ జనతా పార్టీ ఎన్ డి ఏకి కార్యకర్తలే ప్రధాన బలం బలగమని, వారి అంకితభావమే పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తుందని పార్టీ అగ్రనేతలు పేర్కొంటారు. సిద్ధాంతాలు, సాంప్రదాయ సాంఘిక విలువలు మరియు బలమైన జాతీయవాద భావజాలంపై ఆధారపడి, కార్యకర్తల శ్రమతో ఈ జాతీయ పార్టీ విస్తరిస్తోంది. భారతీయ జనతా పార్టీ భాజాప లో కార్యకర్తలే పార్టీకి నిజమైన పునాదులు, బలం. కుటుంబ రాజకీయాలకు భిన్నంగా, అంకితభావం, నిస్వార్థ సేవ మరియు సిద్ధాంతాల ఆధారంగా బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు నాయకత్వం ఎన్నుకోబడుతుంది. కష్టపడే సాధారణ కార్యకర్త కూడా ఉన్నత పదవులు అధిష్టించేలా, పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో అవకాశాలు కల్పిస్తుంది.

## ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి..

- **మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**




కరీంనగర్/జమ్మికుంట/ఫిబ్రవరి 07/అక్షరం న్యూస్:

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించాలని శనివారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో హోర్డింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని, మద్యం, డబ్బులు లాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కును స్వేచ్ఛగా, బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రఫీ లతో పాటు పలువురు ఉన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించే లక్ష్యంతో విద్యుత్ అధికారులు 'ప్రజా బాట'




ఓదెల/పెద్దపల్లి ఫిబ్రవరి 07(అక్షరం న్యూస్)

ఓదెల గ్రామంలో శనివారం నాణ్యమైన విద్యుత్ అందించే లక్ష్యంతో విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాని ఓదెల సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ప్రారంభించారు తారక రామ కాలనీలో విద్యుత్తు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తారకరామ కాలనీలో గతంలో విద్యుత్తు సమస్య నుండి విద్యుత్ అంతరాయం ఉండేదని ఈ సమస్యను గుర్తించి విద్యుత్ అంతరాయం లేకుండా ఉండే విధంగా అదనంగా లైన్ కనెక్షన్ ఇచ్చి కరెంటు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ప్రజా బాట ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలను (తక్కువ వోల్టేజ్, స్తంభాలు, వైర్లు) తక్షణమే పరిష్కరిస్తామని, ముఖ్యంగా మంగళ, గురు, శనివారాల్లో సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటారుప్రజా బాట ఇంటింటికీ తిరిగి విద్యుత్ సమస్యలను పరిష్కరించడం.డయల్ యువర్ ఎస్ఈ వినియోగదారులు నేరుగా అధికారులకు సమస్యలు చెప్పుకునే అవకాశం.ఫిర్యాదుల నంబర్: విద్యుత్ సమస్యల కోసం 1912 ను సంప్రదించవచ్చు. అని అన్నారునిర్వహణ: క్షేత్రస్థాయిలో పర్యటించి స్తంభాలు, వైర్ల సమస్యలను పరిశీలించి వెంటనే దాన్ని మరమ్మతు చేపడతామని అన్నారుగ్రామాలలో నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రజా బాట ఉద్దేశమని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనిగిరి సతీష్ ఏ ఈ నాయక్ లైన్మెన్ రాజ నరసయ్య రాపల్లి రాజయ్య గొర్ల శ్రీనివాస్ గోపతి ప్రవీణ్ దాసరి కోటి సారాయతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న

# 9వ వార్డు బీజేపీ అభ్యర్థి పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్)

కరీంనగర్/జమ్మికుంట/ఫిబ్రవరి 07/అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో 9వ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్) ప్రచారంలో వేగం పెంచుతూ దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారం, వీధివీధి సమావేశాలు, ప్రజలతో నేరుగా మమేకమవుతూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా వింటూ, తాను కౌన్సిలర్‌గా గెలిస్తే పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు, పారిశుధ్యం, పేదల గృహ సమస్యలు వంటి కీలక అంశాలపై స్పష్టమైన ప్రణాళికను ప్రజల ముందు ఉంచుతూ విశ్వాసం కలిగిస్తున్నారు. ప్రచారంలో భాగంగా యువత, మహిళలు, వృద్ధులతో ప్రత్యేకంగా సమావేశమవుతూ వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానని తెలిపారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, స్వచ్ఛమైన వాతావరణం కోసం బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జమ్మికుంట పట్టణానికి మరింత మేలు చేస్తాయని పేర్కొన్నారు. పొనగంటి రవీందర్ ప్రచారానికి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొనడం, బీజేపీ జెండాలు ఎగరవేయడం ద్వారా మద్దతు ప్రకటిస్తున్నారు. ముఖ్యంగా పి.జె.ఆర్ యొక్క అందుబాటు స్వభావం, సేవాభావం ప్రజలను ఆకర్షిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా పొనగంటి రవీందర్ మాట్లాడుతూ, “9వ వార్డు అభివృద్ధే నా ఏకైక లక్ష్యం. మాటలకే పరిమితం కాకుండా పనుల ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెడతాను. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే కౌన్సిలర్‌గా నిలుస్తాను” అని ధీమా వ్యక్తం చేశారు. మొత్తానికి జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డు బీజేపీ అభ్యర్థిగా పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్) ప్రచారంలో దూసుకుపోతూ ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతున్నారు.



## కొమ్మినేని వెంకటయ్యకు నివాళులర్పించిన పార్టీల నాయకులు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7/ తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొమ్మినేని వెంకటయ్య ఇటీవల మృతి చెందారు. శనివారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్త వెంకటగిరి సర్పంచ్ దీవెల వెంకటేశ్వరావు, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కూచిపూడి వెంకటయ్య, పొన్నం కృష్ణయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కొత్త వెంకటగిరి ఉపసర్పంచ్ చారి, స్థానిక నాయకులు ఉన్నారు.

## స్థానాల లక్ష్మీపురం గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన...డిప్యూటీ సీఎం

- అభివృద్ధి పనులను త్వరిగా గతిన పూర్తి చేయాలి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 /వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మండలం స్థానాల లక్ష్మీపురం గ్రామం లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పెద్ద సోదరుడైన దివంగత నేత స్వర్గీయ పీసీసీ మాజీ అధ్యక్షులు మల్లు అనంత రాములు వర్ధంతి సందర్భంగా మల్లు అనంత రాములు సమాధి వద్ద డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో మహాశివరాత్రి సందర్భంగా జరుగుతున్న కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులు, స్నాన ఘట్టాలు, కరకట్ట, కళ్యాణ మండపం, వైరా నదిపై బ్రిడ్జ్, రోడ్డు ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను మహాశివరాత్రి కల్లా త్వరిత గతిన పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శీలం వెంకట నర్సిరెడ్డి దొడ్డ పుల్లయ్య మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.









## ఎన్ టి పి సి టౌన్షిప్ లో నగర సంకీర్తన వేద పఠనం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 7 పెద్దపల్లి

జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి జ్యోతి నగర్ టౌన్షిప్ లో శనివారం ఉదయం అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి నగర సంకీర్తన వేదపఠనం కార్యక్రమం జరిగింది. ఆలయ పూజారి శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో ఉదయాన్నే భక్తులు మహిళలు టౌన్షిప్ లోని అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి పురవీధుల గుండా యాత్ర నిర్వహించారు వేద పఠనంతో యాత్ర కొనసాగింది 11 మంది రుత్వికులు ఈ వేద పట్టణ నాగర సంకీర్తనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి అధికారులు ప్రకాష్ మిట్టల్ సాగర్ రాజు కవితా రెడ్డి కొలిపాక సుజాత తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 07(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని గూడెం గ్రామాల్లో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్లోని పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. జాతీయ సేవా పథకం (ఎనఎసఎస్) 7 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారుఈ కార్యక్రమాన్ని సర్పంచి చిట్ల రామ్ ముదిరాజ్ ప్రారంభించారు ఈ శిబిరంలో భాగంగా జబ్బు పడిన పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పశువులకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించడంతో పాటు దూడలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ సందర్భంగా పాడి రైతులకు పశుపోషణ, పశు గ్రాసం సాగుపై ప్రత్యేక అవగాహన కల్పించి, అవసరమైన పశువులకు శస్త్రచికిత్సలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వెటర్నరీ వైద్యాధికారి మల్లేశం ఉప సర్పంచ్ బుడుగ కుమారస్వామి వార్డు సభ్యులు ప్రశాంత్ తిప్పారావ్ అభిలాష్ కర్ర సరిత పట్టి శ్రీనివాస్ కర్ర హాలియా వీరముసి వెంకటేష్ కారుణ్య తో పాటు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని కలిసిన కేతేపల్లి భాస్కరరావు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /ఫిబ్రవరి /7(అక్షరం న్యూస్)

తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు ఆర్యవైశ్య నాయకులు కేతేపల్లి భాస్కరరావు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని వారి స్వగ్రామం లక్ష్మీపురంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత మల్లు అనంత రాములు వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని కలుసుకొని ఆయన తో ముచ్చటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం తల్లాడ మండల రాజకీయ విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మేజర్ గ్రామపంచాయతీలు ఓడిపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అందుకు కేతేపల్లి వివరణ ఇస్తూ మండలంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ లోపంతో కొన్ని మేజర్ గ్రామపంచాయతీలు ఓడిపోవడం జరిగిందని అన్నారు. అనంతరం తల్లాడ మండలం మున్సిపాలిటీ గా ఏర్పాటు చేయాలని కోరారు. రింగురోడ్డు ఆధునీకరణ, సెంట్రల్ లైటింగ్, డివైడర్, జూనియర్ కాలేజీ, గవర్నమెంట్ హాస్పిటల్ ను ఆధునికరించి డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా హాస్పటల్లో 20 పడకలు ఏర్పాటు చేయాలని, 24 గంటలు వైద్య సదుపాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని వారు కోరారు. అందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగలరని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తెలంగాణ రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొడ్డు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .







## దేగల వెంకటేశ్వర్లకు ఘన నివాళి అర్పించిన అగ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం దేగలమడుగు గ్రామంలో జోనెబోయిన వెంకటేశ్వర్లు దశ దిన కర్మ కార్యక్రమంలో

టీపీసీసీ రాష్ట్ర అధికారప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్, వాకదాని వినయ్ యాదవ్, వాకదాని రామకృష్ణ, రాచబంటి వంశీ, వీరభద్రం తదితరులు పాల్గోని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..

## ఆర్జీ--1 ఏరియా ఓసీ--5ను సందర్శించిన ఎన్నికల పరిశీలకులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జనరల్ అబ్జర్వర్ పద్మజ, డీపీవో సుజాత, డిఏఓ (హెచ్ఈఓ) జ్యోతి శుక్రవారం ఆర్జీ--1 ఏరియా ఓసీ--5ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్జీ--1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి. రమేష్ అతిథులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (ఫారెస్ట్) బానోతు కర్ణ, ఆఫీసియేటింగ్ మేనేజర్ పొనుగోటి శ్రీనివాస్, సీనియర్ సర్వే ఆఫీసర్ దీటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## నేడు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకోవాలి...

- జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి
- ఫిబ్రవరి 8న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్)

మున్సిపాలిటీల పరిధిలో ఓటరుగా నమోదై ఉండి, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న జిల్లా, ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు (ఫిబ్రవరి 8న) ఆదివారం ఉదయం

10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మునిసిపాలిటీల పరిధిలో కేటాయించిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఖమ్మం రూరల్ ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, మధిర మున్సిపాలిటీలో మధిర ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, కల్లూరు మున్సిపాలిటీలో కల్లూరు జిహెచ్ఎస్ లో, వైరా మున్సిపాలిటీలో వైరా తహసీల్దార్ కార్యాలయంలో, సత్తుపల్లి మున్సిపాలిటీలో సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమకు కేటాయించిన కేంద్రాలలో తప్పనిసరిగా హాజరై పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత శాఖాధికారులు ఈ సమాచారాన్ని తమ శాఖ సిబ్బందికి

## అభివృద్ధి, సంక్షేమం అందించే చేతి గుర్తు పై మీ విలువైన ఓటు వేసి గెలిపించండి...

- వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో
- 3 వ వార్డు అభ్యర్థి బొర్రా రాజశేఖర్ సతీమణి బొర్రా ఉమాదేవి...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 3 వ వార్డులో బొర్రా ఉమాదేవి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తు ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. .ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో చేతి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అధికార పార్టీకి అండగా నిలవడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా కాంగ్రెస్ పార్టీ 3 వ డివిజన్ అధ్యక్షుడు పర్స రవి, ఏదునూరి చిన్న కోటయ్య, పర్స రామకృష్ణ, ఉయ్యూరు సతీష్, చింతల నరసింహారావు, సురబి శ్రీను, ధర్నా ఉపేందర్, సురభి నాగేశ్వరరావు, పర్స రాము కాసుల అయ్యప్ప, పర్స పిచ్చయ్య, చింతల సైదులు, బొర్రా వినోద్, పర్స పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం...

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- అధికారం ఉన్నప్పుడు పనులు చేయలేని వాళ్లు... ఇప్పుడు ఏం అభివృద్ధి చేస్తారు...
- ప్రతిపక్ష పార్టీలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూటి ప్రశ్న





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7/ వైరా(అక్షరం న్యూస్)


వైరా మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కోరుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డు నిమ్మ తోట శ్రావణి . 7 పణితి సైదులు .9. కట్ల సంతోష్

17 బత్తుల సుమతి. 18 గోరింట్ల శ్రీదేవి.

19. వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి చింత నిప్పు సులోచన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే రామదాసు నాయక్ జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పీసీసీ కార్యదర్శి కట్ల రంగన్నతో కలిసి వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే రామదాసు నాయక్ కు అభ్యర్థులకు ప్రజలు అడుగడుగున జననీరాజనాలు పలికారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించే బాధ్యత మాది అని ప్రజలు నినాదాలు చేయడంతో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వివిధ వార్డులలోని ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు పనులు చేసే వారికి మాత్రమే ప్రజల నుండి ఇటువంటి మద్దతు ఉంటుందని ఎప్పుడు ప్రజలు అటువంటి వారి పక్కనే నిలుస్తారని అటువంటి వారిని కోరుకుంటారని ఆయన అన్నారు ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం మంత్రులు ప్రజలను పట్టించుకోలేదని అందుకే గడిల పాలనను బద్దలు కొట్టి ప్రజా పాలన తెచ్చుకున్నారని ప్రజా పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కోరిక మేరకు సామాన్య పేద మధ్యతరగతి వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ఆయన అన్నారు

కొందరు

ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు కళ్ళు తెరిచారని అధికారంలో ఉన్నప్పుడు కళ్ళు మూసుకుపోయి అహంకారంతో ప్రజలను పట్టించుకోని వాళ్ళు ఇవాళ ఎన్నికలు రాగానే మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్నారని. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి పనులు చేయని వాళ్ళు ఇవాళ ఇన్చార్జిలుగా వచ్చి ఏం పనులు చేస్తారని ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపిస్తారని ఆయన సూటిగా ప్రశ్నించారు.



మాజీ మంత్రి బాకీ కార్డు పేరుతో ప్రజలకు

మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అటువంటి అబద్ధపు మాటలు ప్రజలు నమ్మరని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేస్తామని ప్రజలకు బాకీ ఉన్న మాట వాస్తవమని త్వరలోనే మిగిలిన పథకాలు కూడా అమలు చేస్తామని కానీ అధికారం లేనివాళ్లు ఐపి పెట్టి పోయిన వాళ్ళు దివాలా తీసిన వాళ్ళు వైరా మునిసిపాలిటీలో ఏమి అభివృద్ధి పనులు చేస్తారో చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఇందిరమ్మ ఇల్లు ఉచిత కరెంటు రైతులకు రుణమాఫీ పండించిన వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ వంటి పథకాలు అమలు చేస్తున్నామని వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేశామని పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే చూసి ఓర్వలేక తిరిగి అధికారం రాదని మనోవేదనతో కారు కూతలు కూస్తున్నారని ఈనెల 13వ తేదీన వచ్చే ఎన్నికల ఫలితాలతో ఆ నోరు మూసుకోవాల్సి వస్తుందని ఫలితాల తర్వాత నాయకులు కంటికి కూడా కనపడని ఆయన అన్నారు నూటికి నూరు శాతం వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు. మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సూతకాని జైపాల్. యువజన విభాగం అధ్యక్షుడు గరిడేపల్లి కిషోర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మం మీరా ఎస్ కే బీభా. వేముల రత్నాకర్ కట్ల నాగరాజు చెరుకూరి కిరణ్ పాణ్యం భాస్కర్ గుత్తికొండ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు భరోసా..

- షాపుల పునర్నిర్మాణానికి డిప్యూటీ సీఎం హామీ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 వైరా (అక్షరం న్యూస్)

గత ఐదేళ్ల క్రితం వైరా రింగ్ రోడ్డు సెంటర్ విస్తరణలో భాగంగా తమ ఉపాధిని కోల్పోయి రోడ్డున పడ్డ చిన్న వ్యాపారులకు త్వరలోనే విముక్తి కలగనుంది. శనివారం వైరా పర్యటనలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రింగ్ రోడ్ సెంటర్ బాధితులతో ముచ్చటించారు. ఎమ్మెల్యే చొరవతో చేరిన ఫిర్యాదు స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఈ సమస్యను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి ప్రత్యామ్నాయం



చూపకుండా షాపులను తొలగించడంతో, అనేక కుటుంబాలు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాయని ఆయన వివరించారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు భట్టి విక్రమార్క స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. తిరిగి షాపుల నిర్మాణం..బాధితుల గోడు విన్న ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. నష్టపోయిన వ్యాపారులకు ప్రభుత్వ పరంగా పూర్తి మద్దతు ఉంటుందని, అక్కడ తిరిగి షాపులు నిర్మించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిర్వాసితుల హర్షం: ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న తమ సమస్య పరిష్కారానికి హామీ లభించడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాజీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్. వర్తక సంఘం నాయకులు మిట్టపల్లి రాఘవరావు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ల పాటి సీతారాములు వేముల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు .. కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధికి మలుపు





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (అక్షరం న్యూస్)

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సుజాతనగర్ లోని 20,22,23 డివిజన్ లలో పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు , స్థానిక నాయకులతో కలిసి డివిజనలలో విస్తృత ప్రచారం నిర్వహించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు,. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలని , కొత్తగూడెం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని వారు అంటూ , హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ , సిపిఎం శ్రేణులు , పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# ప్రచారంలో 20 వార్డులో దూసుకుపోతున్న ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు

- 20వ వార్డు అభ్యర్థి ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు సన్మానిస్తున్న వార్డు సభ్యులు...
- గెలుపు దశగా దూసుకుపోతున్న
- 20 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 వైరా (అక్షరం న్యూస్) వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు 20 వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారంలో ఆమెకు మంచి స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా ఉండ్రు వరలక్ష్మి మాట్లాడుతూ ప్రజాసేవ లక్ష్యంగా ముందడుగు తో సేవ అనేది మాటల్లో కాదు ఆచరణ చూపించాలని నమ్మకంతో ప్రజల మధ్య జీవిస్తూ ప్రజల కోసమే పనిచేస్తూ ఇప్పుడు ప్రజల ఆశీస్సులతో ఎన్నికల ద్వారా మరింత విస్తృతంగా సేవ చేయలేని సంకల్పంతో 20 వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా ముందుకు వస్తున్నానని ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో సేవ చేయటానికి ఒక మార్గం లభిస్తుందని ఆశతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని నన్ను ప్రతి ఒక్కరు ఆశీర్వదించి మీ పవిత్రమైన ఓట్లను హస్తం గుర్తుపై వేసి నన్ను గెలిపించాలని ఆమె ఓటర్లను కోరుతున్నారు. సామాజిక కార్యకర్తగా లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవలు అందించి సేవా విలువలను ప్రవేశపెట్టాలని లక్ష్యంతో ఎన్నికల్లో పాల్గొంటున్నానని ఆమె తెలిపారు సేవ అనేది మాటల్లో కాదు ఆచరణలో చూపించాలి అనే నమ్మకంతో గత లైన్స్ క్లబ్ ద్వారా ప్రజల మధ్య జీవిస్తూ ప్రజల కోసమే పని చేస్తున్నాని ఇప్పుడు 20వ వార్డులో ప్రజల ఆశీస్సులతో మున్సిపల్ ఎన్నికల ద్వారా మరింత విస్తృతంగా సేవ చేయాలనే సంకల్పంతో పోటీ చేస్తునాని ఉండ్రు వరలక్ష్మి తెలిపారు. ప్రజల ఆశీస్సులు తప్పక లభిస్తాయని 20వ వార్డు ప్రజలు విశ్వసించి మద్దతు లభిస్తుందని ఆశిస్తున్నాను వరలక్ష్మి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.







# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం..మంత్రులు తుమ్మల,పొన్నం..

- ప్రణవ్ నాయకత్వంలో హుజూరాబాద్ అభివృద్ధికి నిధులు ఇస్తాం..
- అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కు ఓటేయండి.
- సెంటిమెంట్ కు ఒకసారి మోసపోయారు,మరొక్కసారి మోసపోకండి గోసపడకండి.
- సీఎం రేవంత్ రెడ్డికి ఇష్టమైన వ్యక్తి ప్రణవ్.

కరీంనగర్/జమ్మికుంట/ఫిబ్రవరి 07/అక్షరం న్యూస్: ఈ నెల 11 న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి,అభివృద్ధికి పట్టం కట్టాలని జమ్మికుంట మున్సిపల్ ప్రజలను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్ కోరారు.శనివారం రోజున జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి బిఎన్ రెడ్డి,జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పట్టణంలో డాల్ఫిన్ హోటల్ వద్ద చాయ్ తాగుతూ అందరినీ పలకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని అభ్యర్థులు బాగా కష్టపడి పనిచేయాలని,ఇంటి,ఇంటికి వెళ్లి ఓటర్లను కలవాలని సూచించారు.గతంలో ఈ ప్రాంతంలో ఎంపీగా పని చేసిన నాకు ఈ ప్రాంతంతో అనుభవం ఉందని,మరల ఈ ప్రాంతానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని పొన్నం తెలిపారు.హుజూరాబాద్ లో ప్రణవ్ నాయకత్వంలో నిధులు కేటాయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ నుండి పోటీ చేసే అభ్యర్థులు,వార్డు ఇంచార్జీలు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అస్వస్థతకు గురైన విద్యార్థినుల పరామర్శ.. వసతి గృహ అధికారికి షోకాజ్ నోటీసు**

మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /ఫిబ్రవరి 7 /అక్షరం న్యూస్

సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్యం పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పష్టం చేశారు. బెల్లంపల్లిలోని షెడ్యూల్డ్ కులాల (రాజ) సమీకృత బాలికల వసతి గృహంలో అస్వస్థతకు గురై, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను శనివారం ఆయన పరామర్శించారు.



**వసతి గృహంలో తనిఖీ:**



ఆస్పత్రి సందర్శన అనంతరం సబ్ కలెక్టర్ మనోజ్, ఎస్సీ అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు దుర్గాప్రసాద్ లతో కలిసి కలెక్టర్ వసతి గృహాన్ని సందర్శించారు. అక్కడి వార్డులు, వంటశాల మరియు పరిసరాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శుక్రవారం రాత్రి భోజనం తర్వాత 16 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని, తక్షణమే స్పందించి వైద్యం అందించడం వల్ల అందరూ కోలుకున్నారని తెలిపారు. కోలుకున్న విద్యార్థినులను శనివారం సాయంత్రం డిశ్చార్జ్ చేస్తామని వెల్లడించారు.

**వార్డెన్‌పై చర్యలు:**

ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన కలెక్టర్, విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గాను వసతి గృహ సంక్షేమ అధికారి (ఇూాబొ) సుజాతకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. ఆమె ఇచ్చే వివరణ ఆధారంగా తదుపరి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తోందని, దానిని విద్యార్థులకు చేరవేయడంలో అధికారులు బాధ్యతగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోండి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- 2026-28 కాలానికి నూతన కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం ఈ నెల 9వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ



మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఫిబ్రవరి 7 /అక్షరం న్యూస్ –

జిల్లాలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు 2026-28 సంవత్సరానికి గాను నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వినియోగంలో ఉన్న కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో, ప్రభుత్వం అక్రిడిటేషన్ మాడ్యూల్ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు.మీడియా యాజమాన్యాలు తమ సంస్థ తరపున జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కోరే ప్రతినిధుల జాబితాను జిల్లా పౌర సంబంధాల అధికారి (ఇూ=ూ) కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. సదరు జాబితాలో పేర్లు ఉన్న అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుండి సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిక వెబ్‌సైట్ https://ipr.telangana.gov.అఅ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పారదర్శకమైన విధానంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు

# ఏదులాపురంలో 'ప్రసాద్ రెడ్డి' ప్రచారం!.

- వార్డుల్లో సుడిగాలి పర్యటన.. జనంతో మమేకం
- అండగా ఉంటాం.. అబివృద్ధి చేస్తాం : ప్రసాద్ రెడ్డి
- బ్రహ్మారథం పట్టిన జనం.. హోరెత్తిన ప్రచార ర్యాలీ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్)

మున్సిపల్ పోరులో కాంగ్రెస్ స్పీడ్ పెంచింది. శనివారం ఏదులాపురం పట్టణంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు, కాంగ్రెస్

నేత పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటనతో ఎన్నికల వాతావరణం ఫుల్ హీటెక్కింది. వార్డు వార్డుకూ తిరుగుతూ ఆయన చేసిన ప్రచారం పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది.

**జనం మధ్యలోకి.. సమస్యల దగ్గరకు..**

ఉదయం శాబాదు నగర్ (28వ వార్డు), లిప్రసీ కాలనీ (30వ వార్డు) లలో ప్రసాద్ రెడ్డి పర్యటించారు. ప్రజలతో నేరుగా ముచ్చటించి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

**ర్యాలీతో దద్దరిల్లిన వీధులు..**

సాయంత్రం నాయుడుపేట (3వ వార్డు) నుంచి లక్ష్మి బృందావనం కాలనీ వరకు ర్యాలీ సాగింది. ఆదిత్య నగర్, కార్తికేయ టౌన్‌షిప్ మీదుగా సాగిన ఈ ర్యాలీకి జనం వెల్లువలా తరలివచ్చారు. దారిపొడవునా మహిళలు హారతులతో ప్రసాద్ రెడ్డికి వెల్కమ్ చెప్పారు. కాంగ్రెస్ నినాదాలతో పట్టణ వీధులు మారుమోగాయి. ఏదులాపురం అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చే బాధ్యత తనదని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అమెరికాతో ఒప్పందం మనకే నష్టం

- మన రైతులకు తీరని అన్యాయం జరగనుంది
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ జైరామ్ రమేశ్ విమర్శలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి7 భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. అమెరికా వ్యవసాయోత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాల్ని తగ్గించడం వల్ల అమెరికా రైతులకే ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇటీవల విడుదల చేసిన అమెరికా- భారత్ సంయుక్త ప్రకటనలో.. ఆ ఒప్పందంకి సంబంధంచిన వివరాలేమీ లేవు. భారత్ ఇకపై రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోదనే విషయం మాత్రం స్పష్టంగా తెలుస్తుంది. అలాగే రష్యా నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తే 25 శాతం జరిమానాను భారత్‌పై తిరిగి విధించ్చని అమెరికా ప్రకటించింది' అని రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడిని ఆయన విమర్శించారు. ట్రంప్‌తో మోడీ దిగిన ఫొటోలను ప్రస్తావిస్తూ.. 'ఫొటో ఆప్స్ భారతదేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదని, దౌత్య వైఫల్యాన్ని సూచిస్తున్నాయని ఆయన అన్నారు. భారతీయ రైతులను పణంగా పెట్టి అమెరికన్ రైతులకు సహాయం చేయడానికి భారతదేశం దిగుమతి సుంకాలను తగ్గిస్తుంది. ఈ ఒప్పందంతో అమెరికా నుండి భారత్ వార్షిక దిగుమతులు మూడురెట్లు పెరుగుతాయి. మన దీర్ఘకాల వస్తువుల వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుంది. భారత్ నుంచి అమెరికాకు ఐటి, ఇతర సేవల ఎగుమతులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతుంది. అలాగే అమెరికాకు ఎగుమతులు చేసే భారత్ వస్తువులపై గతకంటే ఎక్కువ సుంకాలు విధిస్తారు. దీన్నిబట్టి చూస్తే.. ట్రంప్‌ను చేసుకున్న కౌగిలింతలు, దిగిన ఫొటోలు పెద్దగా ఫలించలేదు. నమస్తే ట్రంప్.. హౌడీ మోడీపై స్కోర్ చేసింది. స్నేహితుడు ఇకపై స్నేహితుడు కాదు అని జైరాం రమేశ్ అన్నారు.

## ముంబై మేయర్ పదవి బిజెపికే

- బిజెపి మేయర్ అభ్యర్థిగా రితూ తావ్డే
- డిప్యూటి మేయర్‌గా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘూడి
- నామినేషన్లు దాఖలు..11న ఎన్నిక




ముంబై,ఫిబ్రవరి7 ముంబయి మేయర్ పదవిని బిజెపి దక్కించుకోవడం ఖాయమైంది. ఈ క్రమంలో అధికార మహాయుతి కూటమి అభ్యర్థిని ఖరారు చేసింది. భాజపా కార్పొరేటర్ రితూ తావ్డే ఈ బరిలోకి దిగనున్నట్లు ఆ పార్టీ నేత అమిత్ సతమ్ ప్రకటించారు. పార్టీ అగ్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్థానికంగా భాజపా సీనియర్ నేత అయిన రితూ మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ విద్యా కమిటీ అధ్యక్షురాలిగా పనిచేసిన అనుభవం కూడా ఆమెకు ఉంది. ఇక, డిప్యూటీ మేయర్ పదవికి కూటమి అభ్యర్థిగా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘూడిని ఎంపిక చేసినట్లు సతమ్ వెల్లడించారు. రితూ, సంజయ్‌లు శనివారం నామినేషన్లు దాఖలు చేశారు. ఫిబ్రవరి 11న మధ్యాహ్నం ఈ మేయర్ ఎన్నిక జరగనుంది. కాగా.. బృహన్ ముంబయి కార్పొరేషన్ బీఎంసీలో 227 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 118 చోట్ల (భాజపా 89, శివసేన 29) గెలుపును కైవసం చేసుకుంది. ఇక, శివసేన (యూబీటీ) 65, దాని మిత్రపక్షాలైన మహారాష్ట్ర నవనిర్మాణ సేన 6, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (శరద్‌పవార్) 1, కాంగ్రెస్ 24, ఏఐఎంఐఎం 8, ఎన్సీపీ (అజిత్ పవార్) 3, సమాజ్ వాద్ పార్టీ 2 స్థానాలను దక్కించుకున్నాయి. అయితే బిజెపి పైచేయి సాధించడంతో ఇప్పుడు మేయర్ కోసం పట్టుపట్టింది.

## నిరుద్యోగులకు నకిలీ డిఎస్పీ టోకరా

**ఉద్యోగాల పేరుతో లక్షల్లో వసూళ్లు**

**అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు**

విశాఖపట్నం,ఫిబ్రవరి7 పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి అమాయకుల నుంచి లక్షలు కొట్టేశాడో దుర్మార్గుడు. చెల్లుబోయిన లోచన కుమార్ అనే వ్యక్తి నకిలీ డీఎస్పీ వేషంలో లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడ్డాడు. ఈ వ్యవహారం ప్రస్తుతం.. విశాఖ నగరంలో సంచలనం సృష్టిస్తోంది. 2019 నుంచి 2026 వరకు తాను డీఎస్పీ, ఎస్పీ అని చెబుతూ పలు మోసాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై విశాఖ పోలీసులు సీరియస్‌గా దర్యాప్తు చేపట్టారు. నెల్లూరు డీటీసీ(డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్)లో గెస్ట్ ఫ్యాకల్టీగా వెళ్లిన నకిలీ డీఎస్పీ.. పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. నెల్లూరులో దొరికిన నకిలీ డీఎస్పీని విశాఖపట్నానికి తీసుకువచ్చారు పోలీసులు. గ్రూప్ 1 పరీక్షల్లో సత్తా చాటినట్లు లోచన కుమార్ పలు పత్రికల్లో ఫేక్ ప్రచారాలు చేశాడు. అతడిపై విశాఖ సిటీ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ పీఎస్‌లో రెండు కేసులు, ఎంవీపీ పీఎస్, మల్కాపురం పీఎస్, ఫోర్త్ టౌన్ పీఎస్‌లలో చీటింగ్, ఎక్స్‌టార్షన్, జాబ్ ఫ్రాడ్ వంటి కేసులపై ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి. సివిక్ సెంటర్ ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్నట్లు సోషల్ మీడియాలో బిల్డప్ ప్రచారాలకు దిగాడు. లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం పోలీసులు విచారణ చేపట్టారు. నకిలీ డీఎస్పీ లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం నగర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇతనికి సహకరించిన వ్యక్తులు ఇంక ఎవరైనా ఉన్నారా, నగదు లావాదేవీలు ఎవరెవరి ఖాతాల్లోకి వెళ్లాయా అని ఆరా తీస్తున్నారు. ఇతర జిల్లాల్లోనూ ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నాయా అనే కోణాల్లో పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ కేసు నేపథ్యంలో పోలీసులు అభ్యర్థులకు ముఖ్య సూచనలు చేస్తున్నారు. పోలీస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఎవరు డబ్బులు అడిగినా వెంటనే అప్రమత్తంగా ఉండాలని, అధికారిక నోటిఫికేషన్లు, నియామక ప్రక్రియల ద్వారానే ఉద్యోగాలు వస్తాయని పోలీసులు గుర్తు చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి డబ్బులడిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

# విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం



హైదరాబాద్,ఫిబ్రవరి7 (అక్షరం న్యూస్)

దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వరుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైపల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్ధానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకో గలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనా పరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీఏ ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషజగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. '75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

# ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర

**పథకాన్ని నీరుగారుస్తున్న కేంద్ర బిజెపి**

**ఎపి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



తిరుపతి,ఫిబ్రవరి7 మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తుందని,పేదల కడుపు కొట్టేందుకే పథకం పేరు మార్చి 125 రోజులు పెంచుతున్నట్లు బూటకపు మాటలు చెబుతున్నారని తెలిపారు. 8 గంటల ఉన్న పనిని 12 గంటలు చేశారని,

పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం,కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద ప్రజలకు ద్రోహం చేసినట్లు కాదా అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఆచరణలో పెట్టాయని తెలిపారు.గ్రామాలలో గుడులు, బడులు లేకపోయినా బెల్ట్ షాపులు మాత్రం అధికంగా ఉన్నాయని,రాష్ట్రంలో రహదారులు అధ్వానంగా తయారయ్యాయని,రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యంతో ఉందని తెలిపారు.మళ్లీ మన అందరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అటు దేశం అభివద్ధి పథంలో దూసుకుపోతుందని వైయస్ షర్మిల తెలియజేశారు.పై కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు,కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మావుడూరు వెంకటాచలపతి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి








వరంగల్ జిల్లా / వర్ధన్నపేట / ఫిబ్రవరి 7/ అక్షరం న్యూస్ –

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం లో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 12 వార్డులలో విస్తృతంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రచారం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీని గెలిపించి వర్ధనపేట మున్సిపాలిటీలో అభివృద్ధికై ప్రజలు సహకరిస్తారని కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలను కూడా పేదల పక్షపాతిగా ఉన్నాయని రానున్న రోజుల్లో వర్ధన్నపేట మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని అదేవిధంగా వర్ధన్నపేట మున్సిపాలిటీలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ విజయం కై సహకరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వరదన్నపేట అభివృద్ధికి దూరంగా ఉన్నది నేను వచ్చిన 25 నెలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పూనుకొంటూ ఇంటిగ్రేట్ స్కూల్, సబ్ జైలు, మినీ స్టేడియం, వంద పడకల ఆసుపత్రి, ఆర్డిఓ ఆఫీస్ కోసం జరుగుతున్న ప్రయత్నము, మరియు ముఖ్యంగా వర్ధన్నపేట సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్నందుకు వర్ధన పేట ప్రజలు ఆశీర్వదించి వర్ధన్నపేట మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా 12 మంది అభ్యర్థులను గెలిపించాలని కోరినారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ మాట్లాడుతూ రేపు వర్ధన్నపేట మున్సిపాలిటీలో పర్యటించనున్న కేటీఆర్ కు వర్ధన్నపేట మున్సిపాలిటీలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఉన్న మేము పోటీలో నుండి తప్పుకుటం మరి ఇందిరమ్మ ఇండ్లు ఉంటే మీరు తప్పుకుంటారా అని చెప్పి సవాలు విసరడం జరిగింది. అంతేకాకుండా గతంలో వేసిన శిలాఫలకాలన్నీ శవపలకాలే వలే వెక్కిరిస్తున్నాయని వాటి దగ్గర మీరు వెల్లి తప్పు అయిందని చెంపలు వేసుకోండని హితవు పలికినారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు, నగర అధ్యక్షుడు మైసూర్ సురేష్, మండలాధ్యక్షుడు సత్యము, సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, పిన్నింటి అనిల్ రావు, రాజిరెడ్డి, 12 మంది పోటీ చేయుచున్న అభ్యర్థులతో పాటు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామవరం ఏరియా లోని 15 మరియు16, 17, 18 డివిజన్ లలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం.

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 7 / అక్షరం న్యూస్ –: రామవరం ఏరియా లలో ఉన్న 15వ మరియు16,17,18 వ డివిజన్ లలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి వీధి, ప్రతి ఇంటిని, ప్రతి షాపులలో సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ పాలనలో అమలైన ప్రజా సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. ప్రస్తుతం స్థానికంగా నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు --- తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి అంశాలను పరిష్కరించాలంటే ప్రజలతో నిత్యం మమేకమై ఉండే నాయకులే అవసరమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు, ప్రజాక్షేత్రంలో ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ సమస్యల పరిష్కారానికి పోరాడే వ్యక్తిత్వం ఉన్నవారే కాంగ్రెస్ నాయకులని ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి అభిప్రాయపడ్డారు. రామవరం 15వ మరియు 16, 17,18వ డివిజన్‌లు అభివృద్ధి పథంలో నడిపించగల సత్తా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఉందని స్పష్టం చేశారు. జరగబోయే ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అవినీతి, నిర్లక్ష్య రాజకీయాలకు చెక్ పెట్టాల్సిన సమయం వచ్చిందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి, ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.



అందుకే రానున్న ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని రామవరం 15వ మరియు16,17,18 డివిజన్ లో ఉన్న ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, నజీర్, జానీ పాషా, కరీం పాషా, ఐఎన్టీయూసీ నాయకులు ఎండి సత్తార్ పాషా, సకినాల సమ్మయ్య, ఎండి రహీం, శ్రీకాంత్ శర్మ, చందులాల్, కాంపల్లి శ్రీనివాస్, ఎర్రబల్లి ఈశ్వర్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు భారీ సంఖ్యలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జీ5 వేదికగా ఓటిటిలోకి మన శంకరవరప్రసాద్ గారు




మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఆ క్షణం రానే వచ్చేసింది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా.. ఈ సినిమాను ఫిబ్రవరి 11నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దర్శకుడు అనిల్ రావిపూడి మార్కు కామెడీ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందిన ఈ చిత్రం, థియేటర్లలో ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్లలో ఒకటిగా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటించగా, విక్టరీ వెంకటేష్ తన స్పెషల్ అప్పీరెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేశారు. ముఖ్యంగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యే వెర్షన్‌లో థియేటర్లో కట్ చేసిన కొన్ని చిరంజీవి, ÷ఎ గణెళిష్ కాంబినేషన్ కామెడీ సీన్లను కూడా జత చేయబోతుండటం విశేషం.

## జీ5 వేదికగా ఓటిటిలోకి మన శంకరవరప్రసాద్ గారు




మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఆ క్షణం రానే వచ్చేసింది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా.. ఈ సినిమాను ఫిబ్రవరి 11నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దర్శకుడు అనిల్ రావిపూడి మార్కు కామెడీ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందిన ఈ చిత్రం, థియేటర్లలో ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్లలో ఒకటిగా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటించగా, విక్టరీ వెంకటేష్ తన స్పెషల్ అప్పీరెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేశారు. ముఖ్యంగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యే వెర్షన్‌లో థియేటర్లో కట్ చేసిన కొన్ని చిరంజీవి, ÷ఎ గణెళిష్ కాంబినేషన్ కామెడీ సీన్లను కూడా జత చేయబోతుండటం విశేషం.

## జెమిమా రోడ్రిగ్స్‌కు బీసీసీఐ బంపర్ ప్రమోషన్!



భారత మహిళా క్రికెటర్లకు బీసీసీఐ బంపర్ ఆఫర్ ప్రకటించింది. 2026 సీజన్‌కు సంబంధించి కొత్త సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను సిద్ధం చేసింది. ఈసారి కాంట్రాక్ట్ పొందే ఆటగాళ్ల సంఖ్యను 16 నుంచి 21కి పెంచుతూ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా యువ సంచలనం జెమిమా రోడ్రిగ్స్ దశ తిరిగింది. ఆమె ప్రదర్శనకు మెచ్చిన బీసీసీఐ, జెమిమాను ఏ–గ్రేడ్‌లోకి ప్రమోట్ చేస్తూ జీతాన్ని భారీగా పెంచింది. భారత బ్యాటింగ్ వెన్నెముక జెమిమా రోడ్రిగ్స్‌కు బీసీసీఐ ఈసారి పెద్ద పీట వేసింది. గతంలో గ్రేడ్–బీ లో ఉన్న ఆమెను, ఇప్పుడు గ్రేడ్–ఏ కి ప్రమోట్ చేసింది. దీంతో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మలతో పాటు జెమిమా కూడా ఏడాదికి రూ.50 లక్షల పారితోషికాన్ని అందుకోనుంది. వరుస విజయాలతో దూసుకుపోతున్న జెమిమాకు ఇది తగిన గుర్తింపు అని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు గ్రేడ్–బీ లో షెఫాలీ వర్మ, రిచా ఘోష్‌లతో పాటు స్నేహ్ రాణా ప్రమోషన్ పొంది చోటు సంపాదించుకున్నారు. వీరికి ఏడాదికి రూ.30 లక్షలు లభిస్తాయి. ఈ ఏడాది కాంట్రాక్ట్ జాబితాలో అత్యంత ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఏడుగురు కొత్త ఆటగాళ్లకు తొలిసారి సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కింది. ప్రతికా రావల్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, కాశీ గౌతమ్ వంటి యువ ఆటగాళ్లు గ్రేడ్–సీ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఈ గ్రేడ్‌లో ఉన్న 13 మంది ప్లేయర్లకు ఏడాదికి రూ.10 లక్షల చొప్పున బోర్డు చెల్లిస్తుంది. అయితే సీనియర్ ప్లేయర్ పూజా వస్త్రాకర్, యువ సంచలనం శ్రేయాంక పాటిల్ మాత్రం తమ కాంట్రాక్టులను కోల్పోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. గాయాల కారణంగా దూరమైన హర్లీన్ డియోల్ మళ్ళీ జాబితాలోకి రావడం విశేషం. కాంట్రాక్ట్ మనీతో పాటు మ్యాచ్ ఫీజులను కూడా బీసీసీఐ పటిష్టంగా అమలు చేస్తోంది. మహిళా క్రికెటర్లకు పురుషులతో సమానంగా మ్యాచ్ ఫీజులు ఇస్తున్న సంగతి తెలిసిందే. టెస్ట్ మ్యాచ్ ఆడితే రూ.15 లక్షలు, వన్డేకు రూ.6 లక్షలు, టీ20 మ్యాచ్‌లకు రూ.3 లక్షల చొప్పున ఒక్కో మ్యాచ్‌కు లభిస్తాయి. ఐపీఎల్ వల్ల ఇప్పటికే ఆర్థికంగా బలోపేతమైన మహిళా క్రికెటర్లకు, ఈ కొత్త కాంట్రాక్టులు మరింత ఊతాన్ని ఇస్తాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609